ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones: 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 218

విజయవాడ, ఫిబ్రవరి 10, 1975 సోమవారం

4 పేజీలు
25 పైసలు

124937

క్రీస్తుకుపూర్వం 600 ఏళ్ళనాటి మట్టి పాత్రలు

బిలాస్‌పూర్, ఫిబ్రవరి 9— ఇక్కడకు 32 కిలోమీటర్ల దూరంలో గల మల్ గ్రామంలో జరుగుతున్న తవ్వకాలలో క్రీస్తుకుపూర్వం 600 సంవత్సరాలనుంచి మృణ్మయ పాత్రలు లభ్యమయ్యాయి. క్రీస్తుకు పూర్వం రెండు వందల ఏళ్ళకు చెందిన అయిదు అడుగుల విష్ణువు శిలావిగ్రహం కూడా ఈ స్థలంలో లభించినట్టు సాగర్ విశ్వవిద్యాలయం పురావస్తు శాఖ అధిపతి శ్రీ కె. డి. బాజ్‌పాయ్ చెప్పారు.

ampro గ్లూకోస్

తింటే చాలు శక్తిని పెంచే ఆంప్రో గ్లూకోస్ బిస్కట్ తింటే చాలు నోరూరించే ఆంప్రో గ్లూకోస్ బిస్కట్ విటమిన్లన్నింటికి మారుపేరే ఆంప్రో గ్లూకోస్ బిస్కట్

AMPRO FOOD PRODUCTS, Hyderabad

ఇండియా-అరబ్ దేశాల మధ్య సన్నిహిత సంబంధాలకు కృషి

విదేశ పర్యటన రద్దు చేసికొని స్వదేశానికి శ్రీ భుట్టో పయనం

పాక్ మంత్రి హత్యకారణంగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9— పాకిస్తాన్‌లో వాయవ్య సరిహద్దు రాష్ట్రం హోం మంత్రి శ్రీ హమక్ మహమ్మద్‌ఖాన్ షెర్పావో హత్యవార్త ఒకగానే ప్రధాని శ్రీ జుల్ఫీ ఎ. భుట్టో తన విదేశ పర్యటనను మధ్యలోనే ఆపివేసుకుని, వెంటనే స్వదేశానికి తిరిగి వస్తున్నట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

శ్రీ భుట్టో అమెరికా పర్యటన ఇన్నటితో పూర్తిఅయింది. ఆయన తర్వాత యూరప్‌కు, రుమేనియాకు సందర్శించే కార్యక్రమాన్ని రద్దుచేసుకున్నారు.

పెషావర్ యూనివర్సిటీలో జరిగిన బాంబు పేలుడులో పాకిస్తాన్ మంత్రి మరణించారు.

ఈ సంఘటనలో పెక్కుమంది ఇతరులు కూడా గాయపడారు.

ముగ్గురు బాలికలతో సహా 18 మంది విద్యార్థులు పేలుడువల్ల గాయపడినట్టు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది. గాయపడిన వారిలో ముగ్గురు ప్రమాదస్థితిలో వున్నారు.

శ్రీ షెర్పావో ప్రసంగించడానికి నిల్చొని వున్న సభావేదికమీదనే బాంబు పేలుడు జరిగినట్టు ప్రత్యక్షసాక్షి ద్వారా తెలియవచ్చింది

పెషావర్‌లోని పాకిస్తాన్ మంత్రి హత్యకు కారకులని అధికారవర్గాలు ఆరోపించాయి.

కర్ణాటక గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఎంతటి త్యాగంతోనైనా ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినట్టు మైసూరు వార్త.

ఉస్మానియా స్నాతకోత్సవ సభలో సౌదీఅరేబియా పెట్రోలియం మంత్రి ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 9— ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఒక ప్రత్యేక స్నాతకోత్సవంలో సౌదీ అరేబియా పెట్రోలియం మంత్రి డాక్టర్ అహ్మద్ జాకీ యమానికి డాక్టరేట్ ఆఫ్‌లాస్ పట్టాప్రదానం చేసింది.

తమకు జరిగిన గౌరవానికి డాక్టర్ యమాని కృతజ్ఞతలు తెలుపుతూ, ఇండో-అరబ్ సంబంధాలను మరింతపటిష్టం చేయడంలో తమకర్తవ్యాన్ని నెరవేర్చగలమని చెప్పారు.

రెండు దేశాలమధ్య ఇస్లాం కాలానికి ముందునుంచి సంబంధాలు వున్నాయని ఆయన అన్నారు. అరబ్‌లతో సహా ప్రపంచంలో వివిధ సంస్కృతుల సమ్మేళనానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రతీకగా వున్నదని డాక్టర్ యమాని అన్నారు.

ఒకదేశం నిజమైన సంపద, ఆ దేశంలోని విద్యాసంస్థలు, సాధించిన సాంకేతిక విజ్ఞానంవల్ల మాత్రమే ప్రతిబింబిస్తున్నదని డాక్టర్ యమాని అన్నారు ఈ నాడు సంపదగా భావిస్తున్న పెట్రోలు గనులు, సహజ వనరులు ఒకనాటికి భారీ కావచ్చునని ఆయన అన్నారు.

"మాకు బ్రహ్మాండమైన పెట్రోలు గనులు వున్నాయి. పెట్రోలు విల్లలు వున్నాయి. కాని నాకు విద్య మాత్రమే ముఖ్యం" అని ఆయనచెప్పారు.

వైస్ ఛాన్సలర్ శ్రీ పి జగన్మోహన రెడ్డి డాక్టర్ యమానికి స్వాగతం పలుకుతూ, అరబ్ ప్రజలతో ఇండియా స్నేహాన్ని వివరించారు. అరబ్‌ల గత వైభవం వల్ల, ప్రస్తుత ప్రాముఖ్యంవల్ల భారత ప్రజలకు విశేషమైన ఆసక్తి వున్నదని అన్నారు.

స్నాతకోత్సవానికి కాళ్కారిక గవర్నర్ శ్రీ ఎస్ ఓబులరెడ్డి అధ్యక్షత వహించారు.

చంద్రశేఖర్ ప్రకటనల పట్ల తీవ్ర వైఖరి

కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి ఆరుగురు ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9— పార్టీ విధానాలకు భిన్నంగా శ్రీ చంద్రశేఖర్ చేస్తున్న ప్రకటనలను అధిష్ఠానవర్గం తీవ్రంగా పరిగణించాలని ఆరుగురు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు విన్న కోరారు.

కాంగ్రెసు నాయకత్వానికి, కార్యకర్తలకు వ్యతిరేకంగా శ్రీ చంద్రశేఖర్ నిన్న బొంబాయిలో విసిరిన సవాలు ఆశ్చర్యకరం ఏమీ కాదని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గుప్త వత్రికలు మితివాద పార్టీలు, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, ఆర్. ఎస్. ఎస్. అధినేత దియోరస్ వంటి ఫాసిస్టు ఉద్యమ నాయకుల నుంచి పెక్కు ప్రశంసలు పొందుతున్న శ్రీ చంద్రశేఖర్ నుంచి ఇలాంటి ప్రకటన రావడం సహజమేనని వారు అన్నారు.

ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యవర్గ సమావేశం

ఫిబ్రవరి 14 న ఏర్పాటు

శ్రీనగర్, ఫిబ్రవరి 9— పార్టీ పేరు, జెండాల మార్పిడి గురించి పరిశీలించడానికి ప్రత్యేక కార్యవర్గ సమావేశాన్ని వచ్చే శుక్రవారంనాడు ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ మిర్జా అఫ్జల్‌బేగ్ ఏర్పాటు చేసినట్టు పార్టీ కార్యదర్శి శ్రీ మీర్ గులామ్ రసూల్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

కేంద్రానికి, షేక్ అబ్దుల్లాకు మధ్య కుదిరిన ఒప్పందం వివరాలను శ్రీ బేగ్ సమావేశంలో వివరిస్తారు.

లాల్‌పూర్ పట్టణంలో నిషేధాజ్ఞలు

జామ్‌నగర్, ఫిబ్రవరి 9— దౌర్జన్య పూరితులైన గుంపులు, ముఖ్యంగా విద్యార్థులు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సులను నిలిపివేయడానికి, వాటిపై రాళ్ళు రువ్వడానికి యత్నించిన కారణంగా, జామ్‌నగర్ జిల్లా లాల్‌పూర్ పట్టణంలో 144 వ సెక్షన్ కింద మొన్న రాత్రి నిషేధాజ్ఞలు జారీచేశారు.

ఢిల్లీ సందర్శనకు చైనా మంత్రి ఆత్రుత

కలకత్తా, ఫిబ్రవరి 9 — చైనా సంస్కృతి, క్రీడల శాఖ ఉపమంత్రి శ్రీ చవోచెంగ్-హుంగు ఖాను ఢిల్లీ వెళ్ళి అక్కడ దాదాపు పదిరోజులు గడపాలని, ఇండియాలోని కొన్ని ఇతర చారిత్రక ప్రదేశాలను చూడాలని ఎంతగానో ఉవ్విళ్ళూరుతున్నానని చెప్పారు.

ఇక్కడ జరుగుతున్న 33 వ ప్రపంచపు టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో చైనా నుంచి 48 సభ్యులతో కూడిన ప్రతినిధివర్గం పాల్గొంటున్నది. ఈ క్రీడాకారుల బృందానికి చైనీస్ మంత్రి నాయకత్వం వహిస్తున్నారు.

నిన్న శ్రీ చవోచెంగ్ — హుంగ్‌కు ఆయన మకాంచేస్తున్న హాస్టల్ గదిలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీసిద్ధార్థ శంకర్‌రాయ్ తరపున ఒక రుమాలు కొన్ని అపురూపమైన చేతి వస్తువులను బహూకరించారు.

చైనీస్ నాయకుడు చిరునవ్వుతో బహుమతులను స్వీకరిస్తూ, ఇక్కడ ప్రపంచపు ఛాంపియన్ షిప్ పోటీలు ముగిసిన తరువాత తన ప్రతినిధి వర్గంలో సగంమందితో ఢిల్లీ సందర్శించాలని అనుకున్నామని, మిగిలినవారు సింగపూర్, మలేసియాలలో పర్యటనకు వెళ్ళగలరని చెప్పారు.

శ్రీరాయ్ నిన్న ఢిల్లీ వెళ్ళవలసివచ్చి సందున ఆయన తరపున రాష్ట్ర ప్రభుత్వాధికారులు చైనీస్‌మంత్రికి కానుకను అందజేశారు. క్రిందటి బుధవారంనాడు చైనీస్ బృందం నాయకుడు ఇక్కడ సెక్రటేరియట్ గదిలో ముఖ్యమంత్రి శ్రీ రాయ్‌ను కలుసుకొని, దాదాపు 45 నిమిషాలసేపు సంభాషణలు జరిపారు. ఆ తర్వాత వెనువెంటనే శ్రీరాయ్ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌లో కలిసి ఢిల్లీ వెళ్ళారు.

శ్రీరాయ్ చాలసజ్జనుడని, మేధావంతుడని, సహృదయుడని చైనీస్ మంత్రి అభివర్ణించారు. ఆయనను తిరిగి కలుసుకొనగలననే ఆశిస్తున్నామని కూడా శ్రీ చవోచెంగ్—హుంగ్ చెప్పారు.

తాజ్‌మహల్ చూడాలన్న తన ప్రగాఢకాంక్షను వెల్లడిస్తూ దాన్ని సందర్శించడంలో తామెంతో ఆసక్తులమై వున్నామని, తాజ్‌మహల్ తమకు చాల ఉత్తేజకరమైనదని అది యుద్ధంకన్నా ఎక్కువ ఉద్వేగజనకమైనదని చైనీస్ నాయకుడు అభిప్రాయపడ్డారు.

నవచైనా వార్తా సంస్థ (ఎన్. సి. ఎన్.ఎ.) ఇక్కడి నుంచి పంపిన వార్తలలో బుధవారంనాడు కలకత్తాలో జరిగిన చవో-రాయ్ సమావేశం ప్రముఖ స్థానాన్ని పొందింది ఈ విషయం ఇక్కడ నేతాజీ సుభాస్ ఇండోర్ స్టేడియంలో పనిచేస్తున్న ఎన్-సి-ఎన్-ఎ ద్వారా తెలియవచ్చింది.

ఎనమండుగురు ఎన్. సి ఎన్. ఏ. విలేకరులు ఇక్కడ రాత్రింబవళ్ళు పని చేస్తున్నారు. వారువిదేశపు వార్తాభాగం వారు ఏర్పాటుచేసిన సరాసరి కలకత్తా-పీకింగ్ ఛానల్ ద్వారా తమ సాంకేతిక పరిభాషలో వార్తలు పంపుతున్నారు ఈ ఛానల్ చాల అరుదుగా అవరోధాలు వస్తే ఒకటి నుంచి మూడు గంటలు మినహాగా తక్కిన కాలంలో అంతా సక్రమంగా పనిచేస్తున్నదని ఎన్. సి ఎన్. ఏ. బ్యూరో ప్రధానోద్యోగి వాంగ్‌టోమింగ్ చెప్పారు. విదేశపువార్తాభాగం రాత్రింబవళ్ళు పని చేస్తున్నదని. చైనా వార్తా సంస్థ తన వార్తలను నిరాటంకంగా, సాఫీగా పంపడానికి సమస్త సౌకర్యాలను కల్పించామని విదేశపు వార్తా విభాగంవారు చెప్పారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలు: అమెరికన్ పత్రికల విమర్శ

న్యూయార్క్, ఫిబ్రవరి 9— పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై విషేధాన్ని తొలగిస్తూ ఎప్పుడు, ఏ విధంగా ప్రకటన చేయడం సమంజసంగా వుంటుందా అని అమెరికన్ ప్రభుత్వం పరిశీలిస్తున్నప్పటికి, అత్యధిక ప్రచారంగల రెండు పత్రికలు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయి.

శ్రీ భుట్టోకు ఆయుధాలు అందజేయడం "మోర తప్పిదం" కాగలదని "సెయింట్ లూయిస్ పోస్ట్ డిస్పాచ్" పేర్కొనగా, పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా సమస్యను ఎజెండానుంచి తొలగించివేయాలని బాల్టిమోర్ సన్ సూచించింది.

1972 సిమ్లా ఒప్పందం అనంతరం, ఇండో-పాక్ సంబంధాలు బాగా మెరుగుపడ్డాయని, యుద్ధఖైదీల బదలాయింపు, ప్రయాణ, వాణిజ్య, తంతి-తపాలా సర్వీసులు పునరుద్ధరించుకోవడం జరిగిందని "సెయింట్ లూయిస్ డిస్పాచ్" పేర్కొన్నది "అమెరికా ఇచ్చే ఆయుధాలవల్ల ఇండో-పాక్ సంబంధాలు మరింతగా మెరుగుపడతాయా? అలాజరగదు" అని ఆ పత్రిక స్పష్టంచేసింది.

బాల్టిమోర్ సన్ ఒక సంపాదకీయం వ్రాస్తూ, 1971 లో పాకిస్తాన్‌లో భాగంగా వున్న తూర్పుబెంగాల్ మెజారిటీ ప్రజలపట్ల వ్యవహరించిన తీరును ప్రస్తావించింది.

ఆయుధాల సమస్యను విడనాడి, రెండు దేశాలకు ముఖ్యమైన సమస్యలు ఎన్నో వున్నాయని, ఆ అంశాలలో కూడిన జాలిదాన చర్చనియాంశంగా అమెరికన్ అధ్యక్షుడు, పాకిస్తాన్ ప్రధాన మంత్రి చర్చలకు సిద్ధపడవలసిన అవసరం వున్నదని ఆ పత్రిక పేర్కొన్నది.

ఉపాధ్యాయుల సంఘాల సమాఖ్య స్వర్ణోత్సవాలు

డిసెంబరు 27 నుంచి హైదరాబాద్‌లో ఏర్పాటు

జబల్‌పూర్, ఫిబ్రవరి 9— ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అధ్యర్యాన అఖిలభారత ఉపాధ్యాయుల సంఘాల సమాఖ్య స్వర్ణోత్సవాలు వచ్చే డిసెంబరు 27 వ తేదీనుంచి హైదరాబాద్‌లో జరుగుతాయి.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. దక్ష్యు. ఫ్రాంక్లిన్ నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ఈ సందర్భంగా స్వర్ణోత్సవాల విధివిధానాలు చేస్తామని, ఆ నిధితో ఢిల్లీలో ఉపాధ్యాయుల భవనం, ప్రతి రాష్ట్రంలో సమాఖ్య భవనాలు నిర్మించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఎన్నికల విధానంలో మార్పులపై చర్చలకు సమావేశం ఏర్పాటు

ఎన్నికల ప్రధానాదికారికి సోషలిస్టు పార్టి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9— పార్లమెంటు సభ్యుడు శ్రీ మధులిమాయి నాయకత్వాన సోషలిస్టు పార్టి ప్రతినిధివర్గం ఒకటి నిన్న ఎన్నికల ప్రధానాదికారి శ్రీ టి స్వామినాథన్‌ను కలుసుకుని, గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన పొడిగించాలన్న ప్రభుత్వం నిర్ణయం వల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించింది

గుజరాత్‌లో ఎన్నికలు జరపడానికి తాము సిద్ధంగా వున్నట్లు ఎన్నికల సంఘం కమిషనర్ చెప్పినట్టు పార్టి నిన్న విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అయితే రాష్ట్రపతి పరిపాలనను ఎత్తివేస్తూ ప్రభుత్వం నుంచి సమాచారం రావిడి తాము ఎన్నికలు నిర్వహించడాలు పని అయిన చెప్పినట్టు ఆ ప్రకటనలో తెలిపారు

ఎన్నికల సంస్కరణల సమస్యపై చర్చకు వివిధ రాజకీయపక్షాల సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రతినిధివర్గం కమిషనర్‌ను కోరింది.

రాష్ట్రంలో వాణిజ్య వాటికలు

ప్రదేశ్ పారిశ్రామికపు వనర్ల సంస్థ నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 9 — రాష్ట్రంలోని ముఖ్యమైన నగరాలలోను, పట్టణాలలోను వాణిజ్య వాటికలను ఏర్పాటు చేయడానికి తమ సంస్థ నిర్ణయించినట్టు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రాథమిక వనరులు సమకూర్చేసంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. పి. రామారావు తెలియచేశారు.

ఆ వాటికలలో వాణిజ్య సంస్థల ఏర్పాటుకు విద్యావంతులైన నిరుద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వడమే దాని లక్ష్యమని శ్రీ రామారావుఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఆ వాటికలో షాపు నివాస వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుంది. వాణిజ్య వాటికలను విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, తిరుపతిలలో నిర్మిస్తున్నారు. అటువంటి వాటిని హైదరాబాద్, వరంగల్లు, విజాయాబాద్‌లలో నిర్మించాలని కూడా సంకల్పించారు.

ప్రతి వాణిజ్య వాటికలోను సుమారు 40 మంది విద్యావంతులచే వాణిజ్య సంస్థల ఏర్పాటుకు వసతి కల్పిస్తారు.

సాంకేతిక నిపుణులకు, స్వశక్తిపై ఆధారపడే బొత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక సహాయంచేసే దృష్టితో, సంప్రదాయక పారిశ్రామిక వాటికలుగాక, ప్రయివేట్ పారిశ్రామిక వాటికలు, పెద్ద ప్రాజెక్టుల అనుబంధవాటికలను తమ సంస్థ నిర్మిస్తున్నట్టు శ్రీ రావు ఆ ఇంటర్వ్యూలో తెలియజేశారు.

రెండు అనుబంధ వాటికలు ఒకటి భారత్ హెవీ ఎలెక్ట్రికల్స్‌కు రెండవది ఎలక్ట్రానిక్ కార్పొరేషన్‌కు అనుబంధంగా కుషాయిగూడా ప్రాంతంలో ఇప్పటికే నిర్మిస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలోని వివిధ పారిశ్రామిక కేంద్రాలలో గృహనిర్మాణ కార్యక్రమాన్ని తమ సంస్థ ప్రారంభించిందని హైదరాబాద్ సమీపంలోని నందూలాల్ బరాదారి వద్ద 100 ఇళ్ళ నిర్మాణ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలియజేశారు.

అదేవిధమైన గృహనిర్మాణ ప్రాజెక్టులను కుషాయిగూడా, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో సమీప భవిష్యత్తులో నిర్మించడం జరుగుతుందని శ్రీ రావు వెల్లడించారు

పారిశ్రామికవేత్తలను సిమెంటు, ఉక్కు వంటి వస్తువుల సప్లయికి హామీగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను వస్తువుల డిపోలను తమ సంస్థ ప్రారంభిస్తుందని ఆయన తెలియజేశారు.

ప్రస్తుతం తమ సంస్థ యాజమాన్యం కింద 52 పారిశ్రామిక వాటికలు, 15 పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలు వున్నాయని, ఇంకా పెక్కింటిని ఏర్పాటుచేయాలను కొంటున్నట్టు శ్రీ రావు వివరించారు.

ఇండియాకుఫ్రాన్స్‌చే అదనంగా 57.80 కోట్ల సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9— భారత సహాయక దేశాల బృందంలో సభ్యదేశమైన ఫ్రాన్స్, 1975-76 సంవత్సరంలో అదనంగా 57.80 కోట్ల రూపాయలు ఇవ్వడానికి అంగీకరించింది.

ఈ మేరకు ఒక ఒప్పందంపై శుక్రవారం నాడు పారిస్‌లో సంతకాలు జరిగాయి. ఈ సంవత్సరం ఇలాంటి ఒప్పందాలు చేసుకున్న సహాయకబృందం సభ్యదేశాలలో ఫ్రాన్స్ మొదటిది.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీపై ఉభయ సభలలో తీర్మానాలు

లెజిస్లేటర్లకు అఖిలపక్ష సమావేశం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 9—విశాఖపట్నం ఉక్కు కర్మాగారం నిర్మాణాన్ని త్వరితం చేయవలసిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానాలు ఆమోదించవలసిందిగా, ఉభయ శాసనసభలలోని సభ్యులను అభ్యర్థించాలని నేడిక్కడ సమావేశమైన అఖిలపక్ష కార్యాచరణ సంఘం నిర్ణయించింది.

సంఘం సమావేశానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణాన్ని త్వరితం చేయడానికి వీలుగా ఈ వ్యవహారాన్ని ఢిల్లీలో చేపట్టవలసిందిగా రాష్ట్రంనుంచి ఎన్నికైన లోకసభ, రాజ్యసభ సభ్యులకు సమావేశం విజ్ఞప్తి చేసింది

సమావేశానికి శాసనసభలో ప్రతిపక్ష

(మిగతా 2 వ పేజీలో)

గఫూర్‌నుతొలగించకపోతే అసెంబ్లీకి గైర్‌హాజరు

బీహార్ కాంగ్రెస్ ప్రత్యర్థివర్గం నిర్ణయం

పాట్నా, ఫిబ్రవరి 9— అధిష్ఠాన వర్గం అభిలాషకు వ్యతిరేకంగా, రాష్ట్ర నాయకత్వాన్ని మార్పు చేయాలన్న జగన్నాథ మిశ్రా, కేదార్ పాండే వర్గానికి చెందిన లెజిస్లేటర్లు నేటి ఉదయం మర్రి సమావేశమై, బీహార్ ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్ నాయకత్వంలో తమకు విశ్వాసం లేదన్న నిర్ణయాన్ని పునరుద్ఘాటించారు.

సమావేశం నిర్ణయాన్ని శాసనసభ్యుడు శ్రీ శివదరన్ సింగ్ జెరిపోనీలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి కె దాదువాకు తెలియజేశారు. శ్రీ సింగ్‌కు ఈ వారం మొదట్లో లెజిస్లేటర్ పార్టి కార్యదర్శి పదవి తప్పిపోయింది. హోంమంత్రి రఫీక్ ఆలం గృహంలో నేటి ఉదయం సమావేశం జరిగింది.

ఇప్పటికే లాసు పార్టి కార్యదర్శిగా పనిచేస్తుంటున్న శ్రీ సింగ్, వ్యవసాయ మంత్రి డాక్టర్ జగన్నాథ మిశ్రా గృహంలో విలేకరులతో మాట్లాడుతూ, శ్రీ గఫూర్ పార్టీ నాయకుడుగా కొనసాగితే అసెంబ్లీకి హాజరుకావడానికికూడా సిద్ధంగాలేని సభ్యుల అభిప్రాయ సరళిని కాంగ్రెసు అధ్యక్షునికి తెలియజేయడం జరిగిందని చెప్పారు.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ శిక్షణ శిబిరం

రాంచీ, ఫిబ్రవరి 9— ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సీతారామ్ కేసరి నేటి ఉదయం పతాకాన్ని ఎగురవేయడంలో బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు శిక్షణ శిబిరం నేటి ఉదయం ఇక్కడి ప్రారంభమయింది. శిబిరం మూడు రోజులపాటు జరుగుతుంది.

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పార్టిలో సమైక్యత అవసరాన్ని శ్రీ కేసరి నొక్కి చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ గఫూర్, అయన మంత్రివర్గ సహచరులు, ప్రభృతులు హాజరవుతున్నారు. గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

యుగోస్లావ్ ప్రతినిధివర్గం

ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—యుగోస్లావియా నుంచి ఉపప్రధాని డాక్టర్ ఎ. రాటస్ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం నేటి ఉదయం ఇక్కడికి చేరింది. వీరు రేపు ఇక్కడ ప్రారంభంకానున్న ఇండో-యుగోస్లావియా సంయుక్త సంఘం సమావేశంలో పాల్గొంటారు.

వాణిజ్యమంత్రి ప్రొఫెసర్ డి. పి. ధరోపాధ్యాయ, తదితరులు విమానాశ్రయంలో యుగోస్లావ్ ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పారు.

ఈ కమిటీ సమావేశాలు నాల్గు రోజులు జరగవచ్చు. కొన్ని రోజులుగా ఉభయదేశాల అధికారులు, నిపుణులు మూడవ దేశాలలో ఇండో-యుగోస్లావ్ సంయుక్త వత్తకాలపై ఉపసంఘంగా సమావేశమై చర్చలు జరుపుతున్నారు.

శివసేన నాయకుడు శ్రీ ఠాకరే బెదరింపు

బొంబాయి: ఫిబ్రవరి 9— మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలమధ్య 18 సంవత్సరాలుగా అపరిష్కృతంగావున్న సరిహద్దు వివాదాన్ని ఎన్నికలకు ముందు పరిష్కరించకపోతే సాధారణ ఎన్నికలు జరపడానికి తమ శివసేన అనుమతింపదని శివసేన నాయకుడు బాల్ ఠాకరే నిన్న ఇక్కడి బహింగసభలో ప్రసంగిస్తూ బెదరించారు.

ఇండియా-సౌదీల మధ్య ఆర్థిక సహకారం: కమిషన్ ఏర్పాటుకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—సౌదీ అరేబియా తేలిక వరకలపై ఇచ్చే దీర్ఘకాల ఋణాలను ఉపయోగించుకొని సంయుక్త పారిశ్రామిక సంస్థల ఏర్పాటు రూపంలో ఆర్థిక సహకారానికి సంయుక్త కమిషన్ ఏర్పాటు చేయాలని ఇండియా, సౌదీ అరేబియాను నిర్ణయించాయి.

సౌదీ అరేబియా పెట్రోలియం శాఖ మంత్రి షేక్ యామని నిన్న యిక్కడ పత్రికా గోష్ఠిలో ఈ విషయం తెలియజేశారు. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇతర కేంద్ర మంత్రులతో మూడు రోజులపాటు అధికార స్థాయిలో చర్చలు జరిపి, తరువాత ఆయన ఈ విషయం చెప్పారు.

సంయుక్త కమిషన్ ఏర్పాటు విషయం గురించి లాంఛనప్రాయపు ఒప్పందంపై సంతకాలు చేయడానికి తమ దేశపు అధికారులబృందం ఈనెలాఖరుకు భారతదేశం వస్తుందని ఆయన తెలియజేశారు.

ఇండియా, సౌదీ అరేబియాల మధ్య సంబంధాలలో నూతన యుగం ప్రారంభమౌతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికపై ఉభయ దేశాల మధ్య సహకారం రెండు వైపుల నుంచి ఉంటుందని తాము ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

పెట్రోలును ఇండియాకు అమ్మి పద్దతిపై సప్లయి చేయడానికి శ్రీ యామిని నిరాకరించారు. పెట్రోలును నగదురూపంలో మాత్రమే అమ్మాలన్నది తమ దేశవిధానమని ఆయన చెప్పారు. ఇండియావంటి వర్ధమాన దేశాలకు అనుకూలంగా పెట్రోలును ప్రత్యేక రేట్లకు అమ్మడానికి అవకాశం లేదని, ఎవరికైనా ఒకే రేటుకు అమ్మాలన్నది తమ విధానమని ఆయన స్పష్టం చేశారు.

అయితే తమ అవసరాలు తీర్చుకోడానికి అవసరమైన పెట్రోలు సప్లయిలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఇండియాకు ఆయన హామీఇచ్చారు.

సమీప భవిష్యత్తులో పెట్రోలు ధరలు పెంచడం జరగదని శ్రీ యామని అన్నారు. పెట్రోలు ధరలు కొంత తగ్గించడానికి తాము ఇంకా ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు

సౌదీ అరేబియాలో సంయుక్తంగా నిర్మించాలనుకొన్న పరిశ్రమలలో మందులు, ఎరువుల పరిశ్రమలు కొన్ని అని ఆయన పేర్కొన్నారు.

అమెరికా బెదరింపు

బలప్రయోగం చేస్తామని అమెరికా చేసిన బెదరింపును అరబ్ దేశాలు, ప్రత్యేకించి తమ దేశం అంత తీవ్రమైనదిగా పరిగణించబోవని షేక్ యామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇండియా—పాకిస్తాన్‌లమధ్య వివాదం అంతంకావాలని, ఉపఖండంలో మరింత సుహృద్భావ సంబంధాలు ఏర్పడడానికి అన్ని అడ్డంకులు తొలగాలని అరబ్ దేశాలు కోరుకున్నాయని శ్రీ యామని ఇంకొక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

రైతాంగానికి చౌకగా విద్యుత్ సరఫరా కృషిలో సహకారం

విద్యుచ్ఛక్తిఉద్యోగులకు నార్ల తాతారావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 9—దేశంలో కెల్లా ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి ఉత్పాదన వ్యయం ఎక్కువ అని రాష్ట్ర విద్యుత్ బోర్డు చైర్మన్ శ్రీ నార్ల తాతారావు పేర్కొన్నారు.

నేడిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ లైసెన్సిడ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ల సంఘం వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ తాతారావు, విద్యుచ్ఛక్తిలో నష్టాలు కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ అని తెలియచేశారు.

సంఘం అధ్యక్షుడు, శాసనసభ్యుడు అయిన శ్రీ పి. గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి బోర్డు వల్ల పదభిప్రాయం నశించిందని, విద్యుచ్ఛక్తి విరవదికంగా సరఫరా అవుతుందని గ్రామీణులు విశ్వసించలేకుండా వున్నారని అన్నారు

నష్టాలను నివారించి, ఉత్పత్తిని పెంచడంలోను, విద్యుచ్ఛక్తిని ఏడి, పన్నెండు వైపులకు చౌకగ లభించేట్లు చేయడంలోను బోర్డుకు సహకరించవలసిందని శ్రీ తాతారావు సంఘం సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

సమ్మెలకు పూనుకోకపోవడంవల్ల సంఘాన్ని శ్రీ తాతారావు అభినందించారు. విద్యుచ్ఛక్తి బోర్డు సామర్థ్యం మెరుగుపడేట్లు చూసేందుకు, ఉద్యోగుల పరిస్థితులు మెరుగు అయ్యేందుకు చర్చలు జరపడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవలసిందని ఆయన వారిని కోరారు.

డిప్లొమా వున్న ఉద్యోగుల కోర్కెలను పరిశీలించవలసిందని కోరుతూ శ్రీ పి. నరసింహమూర్తి శ్రీ తాతారావుకు ఒక మెమొరాండం అందజేశారు.

సోవియెట్ అంతరిక్ష యాత్రికద్వయం భువికి రాక

మాస్కో ఫిబ్రవరి 9— అంతరిక్షంలో సోవియెట్ పరి

1975 ఫిబ్రవరి 10 సోమవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర
పుష్య బహుళ చతుర్దశి
చతుర్దశి: ఉ॥ 7-18
శ్రవణం: రా॥ 11-33
వర్జ్యం: తె॥ 4-01 నుంచి 5-47 వరకు

* * *

1975 ఫిబ్రవరి 11 మంగళవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర
పుష్య బహుళ అమావాస్య
అమావాస్య: ఉ॥ 9-18
ధనిష్ఠ: రా॥ 2-0.
వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

తెలుగు బోధనకు అంతర్జాతీయ కేంద్రం

నెలకొల్పనున్నట్టు విద్యామంత్రి వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 8— దేశంలోని ఇతర రాష్ట్రాలలోను, విదేశాలలోను వుండే ఆంధ్రుల పిల్లలకు తెలుగు నేర్పేనిమిత్తం అంతర్జాతీయ కేంద్రమును నెలకొల్పనున్నట్టు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడిక్కడ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ సప్తమ రచయితల మహాసభలో ఆయన ప్రసంగిస్తూ, బయట ప్రాంతాలలోవుండే ఆంధ్రులు తమ పిల్లలకు తెలుగుభాషను నేర్పాలని కుతూహలపడుతున్నారని చెప్పారు.

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఢిల్లీ, మద్రాసు, బొంబాయి, కలకత్తాలలో ప్రాంతీయ సదస్సులు జరుగుతాయని శ్రీ కృష్ణారావు చెప్పి ఉండారు.

ఎరువుల అందుబాటుపై భయానికి ఆస్కారం లేదు

ధర్మాజీగూడెం సభలో శ్రీ చొక్కారావు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

ధర్మాజీగూడెం, ఫిబ్రవరి 8— వచ్చే ఖరీఫ్ పంటకు రాష్ట్రానికి రెండు లక్షల టన్నుల ఎరువులు లభించనున్నందున, ఎరువుల అందుబాటు గురించి ఆందోళన చెందవలసిన పనిలేదని వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు రైతులకు హామీ ఇచ్చారు.

ఇక్కడ సుమారు 300 ఎకరాల మిరప తోటలపై విమానాల ద్వారా 'కిలెక్స్ కార్బోరిల్' క్రిమి సంహారక ఔషధాన్ని చల్లే కార్యక్రమాన్ని శ్రీ చొక్కారావు నేటి సాయంత్రం ప్రారంభించిన సందర్భంగా ఎరువుల గురించి పలువురు వెలిబుచ్చిన భయాందోళనలకు సమాధానంగా ఈ హామీ యిచ్చారు.

అయితే కొరత ఏర్పడినదనే విపరీత ప్రచారం కారణంగా బ్లాక్ మార్కెట్ దారులు మరింతగా పరిస్థితిని స్వలాభానికి వినియోగించుకుంటున్నారని రైతులు ఆగ్రహమై ఆందోళన ప్రయత్నాలను సమ్ము చేయాలని శ్రీ చొక్కారావు విజ్ఞప్తి చేశారు.

విమానాల ద్వారా మందులు చల్లే కార్యక్రమాన్ని రైతులు విరివిగా వినియోగించుకొనవలసిన అవశ్యకతను, దానివల్ల ప్రయోజనాలను శ్రీ చొక్కారావు ఉద్ఘాటించారు. అయితే పల్చిడీ ఇవ్వడం ద్వారా రైతులకు ప్రత్యేకంగా ఈ సదుపాయం కల్పించడం సాధ్యం కాదని, రైతులే ఇందుకు సమీకృతం కావాలని సూచించారు. రైతులకు వివిధ రకాలుగా ఋణాలు ఇవ్వడం జరుగుతున్నదనీ, వీటిని వ్యవసాయంపై పెట్టుబడి గా వినియోగించుకోనడంద్వారా తిరిగి సక్రమంగా చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో 13 లక్షల రూపాయలు ఇందుకు కేటాయించగా, రెండు లక్షలు మాత్రం ఖర్చు అయిందనీ, ఇందుకు పాత ఋణాల చెల్లింపులో జాప్యంవల్ల కొత్తగా ఋణాలకు అర్హత లేకపోవడమే కారణమని ఆయన అన్నారు.

ఎనిమిది లక్షల ఎకరాలలో ఈ సంవత్సరం రాని పంట వేయడం ద్వారా, ఎకరా దిగుబడి పెంచే కృషి ద్వారా ఆహారోత్పత్తికి ప్రభుత్వం చేస్తున్న కృషికి రైతులు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి ప్రత్యేకంగా వచ్చిన కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ విన్నమనేని కోటేశ్వరరావు ప్రసంగిస్తూ, విమానాల ద్వారా మందులు చల్లడంవల్ల మొత్తం పొలానికి ఒకేసారి తెగుళ్ళబాధ తప్పడమేకాక రైతులకు మందులవల్ల అనారోగ్యం సమస్య కూడా తప్పుతుందని అన్నారు. ఎరువుల పంపిణీలో స్వల్పలోపాలు మినహాయిస్తే, ఈ సంవత్సరం ఎన్నడూ లేనంత ఖచ్చితంగా జిల్లాలకు కోటాలు అందాయని ఆయన చెప్పారు.

తొలుత చీరాలపూడి సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణ స్వాగతంచెబుతూ, ఎకరానికి 40 రూపాయలు అవుతున్నందున విమానాలద్వారా స్ప్రేకి రైతులు ముందుకు రాలేదని, అయితే బడవవంతు సమితిసబ్సిడీ యిచ్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. తమ ప్రాంతం మెట్ట తాలూకా అయినందున లెవి కషయంలో ఉదారంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అలెంబిక్ కంపెనీ ఉత్పత్తి అయిన 'కిలెక్స్ కార్బోరిల్' స్ప్రే కార్యక్రమం పరిసర ప్రాంతాల రైతులలో గణనీయమైన ఉత్సాహాన్ని రేకెత్తించింది పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాలకు ఈ కెమికల్ సంహారక ఔషధం ఎంపిక చేసారు ఇండో-పారామౌంట్ సర్వీసెస్ (గుంటూరు), రాజ్‌కుమార్ ఏజెన్సీస్ (విజయవాడ)ల తరపున శ్రీ ఎన్. రామకృష్ణ, శ్రీ ఎం. రామకృష్ణ, అలెంబిక్ కంపెనీ తరపున శ్రీ కె. వి. మూర్తి కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

హెలికాప్టర్ పైలట్ శ్రీ పి. ఎస్. రావు ప్రసంగిస్తూ, ఆంధ్రదేశంలో విమానాల ద్వారా స్ప్రేచేసే కార్యక్రమాన్ని పంజాబ్‌లోవలె అధికంచేయాలని సూచించారు.

చింతలపూడి బి. డి. ఒ. శ్రీ కె. పి. గురవాచార్యులు వందనసమర్పణ చేశారు.

స్త్రీల పేరిట మగవారి రచనలు

రెండవ రోజు రచయిత్రుల సభలో శ్రీమతి రామలక్ష్మి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 8— ఆంధ్ర రచయిత్రుల రెండవరోజు సమావేశం నేటి ఉదయం 9 గంటలకు హిందీ చేంబరులో శ్రీమతి కె. రామలక్ష్మి అధ్యక్షతను జరిగింది.

"స్వాతంత్ర్యానంతరం తెలుగు నవలలలో సామాజిక చైతన్యం" అనే అంశంపై గోష్ఠి జరిగింది.

శ్రీమతి పరిమళా సోమేశ్వర్ గోష్ఠిని ప్రారంభిస్తూ రాజకీయాలలో రచయిత్రులు కూడా పాహతి ధర్మాలను కోల్పోతున్నారని అన్నారు.

కుమారి శ్యామలారాణి మాట్లాడుతూ సామాజిక సమస్యలను పరిష్కరించే రచనలను ఎక్కువగా రచయిత్రులు వ్రాయాలని అన్నారు. నవలలు అంచే పాఠకులను కట్టుకున్న వల అన్నట్టుగా వుండరాదని అన్నారు.

శ్రీమతి కావలిపాటి విజయలక్ష్మి మాట్లాడుతూ నవలలు ఉదివి నూటికి ఒక్కడైనా కట్నం తీసుకోనకుండా పెళ్ళిచేసుకున్నప్పుడే నవలారచన సఫలమైనట్టు అని అన్నారు.

శ్రీమతి వి కోటేశ్వరమ్మ మాట్లాడుతూ సాహిత్యానికి జీవితానికి సంబంధం వుండాలని, భావన, కల్పన, రచనా శక్తులతో రచయిత్రులు ఉత్తమ రచనలను చేయాలని అన్నారు.

శ్రీమతి యస్. రూనీ మాట్లాడుతూ, నవలలద్వారా సామాజిక చైతన్యమూ నవలలు. సామాజిక చైతన్యమూ అని ప్రశ్నించుకొని రచయిత్రులు ఆచరణ సాధ్యంగావుండే భావాలతో రచనలను పాగించాలని అన్నారు.

సభాధ్యక్షురాలు శ్రీమతి కె రామలక్ష్మి అంత్యోపన్యాసంచేస్తూ శ్రీలపేరుతో నూటికి 60 మంది మగవాడు రచనలను సాగిస్తూ ఆడవారి పేర్లను ఉపయోగిస్తున్నారని అన్నారు.

పీయెల్ రచయితలకు, నవలారచయితలకు చాలా వ్యత్యాసం వున్నదని అన్నారు. సిద్ధాంతానికి బానిసయైన రచయిత ఎక్కడో ఒకచోట తన సిద్ధాంతాన్ని ఇరికిస్తారని అన్నారు.

శ్రీ పతి సరస్వతీ బాబూరావుకూడా మాట్లాడారు.

సభా ప్రారంభంలో కుమారి పంబాకి మంతకమణి స్వాగతం చెప్పారు.

నేటి ఉదయం జరిగిన గోష్ఠికి ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ బెజవాడ గోపాల రెడ్డి హాజరయ్యారు.

అమెరికాలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుదల

ఆర్థిక సంక్షోభం తీవ్రరూపం దాల్చే ప్రమాదం

వాషింగ్టన్, ఫిబ్రవరి 9— కడచిన 33 సంవత్సరాలలో మున్నెన్నడూలేనంత తీవ్రస్థాయికి అమెరికాలో నిరుద్యోగుల సంఖ్య పెరిగింది.

కడచిన జనవరిలో 8.2 శాతం నిరుద్యోగులున్నారని కార్మిక శాఖ వెల్లడించింది. నిరుద్యోగుల సంఖ్య పెరగడంతో షేర్ మార్కెట్‌లో వాటాదారులు పడిపోయాయి. అమెరికా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం వచ్చింది.

కడచిన నెలలో 9,30,000 మంది అమెరికన్లు నిరుద్యోగులయ్యారు.

అమెరికా పత్రికలలోకూడా పెక్కు మంది నిరుద్యోగులవుతున్నారు.

బీహార్ రాజకీయాలు:

తిరుగుబాటు వర్గం పట్ల అధిష్ఠానవర్గం దృఢవైఖరి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— బీహార్ నాయకత్వాన్ని మార్చాలన్న కోర్కెను అధిష్ఠాన వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని, శ్రీ గఫూర్‌ను తొలగించాలని కోరే వారి పట్ల కఠిన వైఖరి అవలంబించగలదని ఇక్కడ విశ్వసనీయ వర్గాల వల్ల తెలుస్తున్నది.

శ్రీ బాబూజగ్జీవన్ నేడు ప్రధాన మంత్రిని కలుసుకుని వివిధ రాష్ట్రాలలోని పార్టీ వ్యవహారాలపై చర్చించారు.

కొందరు లెజిస్లేటర్లు గఫూర్‌కు వ్యతిరేకంగా ప్రారంభించిన ఉద్యమాన్ని ప్రోత్సహించకూడదని ఏకాభిప్రాయానికి వచ్చారు.

గఫూర్‌ను తొలగించాలని నిర్ణయించడం పార్టీకి మేలుకంటె కీడు కల్గించుతుందని, పరిస్థితి రెచ్చగొడుతుందని అధిష్ఠానవర్గం భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

నాయకత్వంలో మార్పుకావాలని కోరే లెజిస్లేటర్ల పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి వుంటారని. 12 వ తేదీన ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాన్ని బహిష్కరించడం లాంటి తీవ్రమైన చర్యకు దిగబోవన్న విశ్వాసాన్ని కూడా ఆ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

గుంటూరు జిల్లా రైతుల భూముల విస్తీర్ణం వివరాలు

జిల్లా కలెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, ఫిబ్రవరి 8 — గుంటూరు జిల్లాలో పది ఎకరాల మాగాణి లేక 20 ఎకరాల మెట్టకు మించి భూమిగల రైతులు ఈ నెల 28 వ తేదీలోగా తమ భూమి విస్తీర్ణం వివరాలను గుంటూరు, నర్సరావుపేట, తెనాలిలో ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్ కార్యాలయానికి అందజేయాలని జిల్లా కలెక్టర్, శ్రీ చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రత్యేకంగా తయారుచేసిన డిక్లరేషన్ ఫారాలనుగాని, టైపు చేసిన ఫారాలను గాని మూడు కాపీల పంపున ఈ కార్యాలయాలకు రిజిష్టరు పోస్టులోగాని స్వయంగా గాని అందజేయాలి.

ఇతర తాలూకాలలో భూములుగల వారు విడిగా ఈ పని తాలను పంపవలసివుంటుంది.

28 వ తేదీలోగా వివరాలు సమర్పించని వారికి రెండు సంవత్సరాల జైలు శిక్షగాని, రెండు వేల రూపాయల జరిమానాగాని లేక రెండు శిక్షలు గాని విధించవచ్చునని జిల్లా కలెక్టరు ప్రకటించారు.

అఖిలపక్ష సదస్సు

(1 వ పేజీ తరువాయి)

నాయకుడు శ్రీ వి. శ్రీకృష్ణ శాసనమండలిలో సి పి ఐ నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు. సి. పి. ఐ. లెజిస్లేటర్లు శ్రీ సన్యాసిరావు శ్రీ వంకా సత్యనారాయణ, కాన్సిలర్‌లో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ వి. పి రాఘవాచారి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, సి పి ఐ. నాయకుడు శ్రీతమ్మారెడ్డి సత్యనారాయణ, రైతుసంఘ నాయకులు శ్రీ యల్లమందా రెడ్డి, జనసంఘంకు చెందిన శ్రీ కృష్ణమోహన్ ప్రభృతులు హాజరయ్యారు

న్యూఢిల్లీనుంచి ఉక్కు ఫ్యాక్టరీ అధికారుల కార్యాలయాన్ని విశాఖపట్నానికి మార్చాలని, ప్రాజెక్టు నివేదికను త్వరలో పూర్తిచేయాలని కూడా కేంద్రాన్ని కోరడం జరిగింది.

గోదావరి జలాల మళ్ళింపు పథకాన్ని వెంటనే పూర్తిచేయాలని, ఉక్కుకర్మాగారం స్థానం అనిశ్చితంకాదని ప్రజలలో విశ్వాసం కల్గించేందుకు సివిల్ వర్క్సు ప్రారంభించాలని ఈ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఉక్కు ఫ్యాక్టరీ స్థలంవద్ద ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషన్ నిర్మించాలని, బాంచెరువు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ప్రారంభించాలని కూడా సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

ఉక్కు కర్మాగారం నిర్మాణం త్వరిత గతిన పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశాలు జరిపి. తీర్మానాలు చేయాలని అన్ని జిల్లా పరిషత్‌లను, పంచాయతీ సమితులను, ప్రజలను ఈ సమావేశం కోరింది.

సి పి. ఐ నాయకుల అనంతరం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ కృష్ణమోహన్, శ్రీ రామచారి ప్రసంగించారు. కన్వీనర్ శ్రీ తెన్నేటి విశ్వనాథం అమోదించిన తీర్మానాలను చదివి వినిపించారు.

సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెసుతో కలసి ఆందోళన చేయడంవల్ల మంచికంటే చెడే ఎక్కువ జరుగుతుందని, వారు మధ్యలో ఉద్యమాన్ని దెబ్బతీస్తారని శ్రీ కృష్ణమోహనరావు చెప్పారు.

కేరళ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎం మణి సమ్మెచేస్తున్న ఎన్. జి. ఓ.లను డి.ఐ.ఆర్. కింద అరెస్టు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యను గర్హించినట్టు కన్ననూరి వార్త.

ఇండో- బంగ్లా చర్చలు

పాక్‌కు అమెరికా సైనిక సహాయంపై ప్రస్తావన

ఢాకా, ఫిబ్రవరి 8— నేడిక్కడ ప్రారంభమైన ఇండో-బంగ్లా ద్వైపాక్షిక చర్చలలో పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయం పునరుద్ధరించనున్న సమస్య ప్రస్తావనకు వచ్చింది

ఈ విషయంపై ఉభయ పక్షాలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. ఉపఖండంలో ఉద్రిక్తత పుండరాదని ఉభయులూ అంగీకరించారు.

నేటి సాయంత్రం గంటన్నర సేపు చర్చల అనంతరం ఇండియా డిప్యూటీ హైకమిషనర్ శ్రీ జె ఎన్. దీక్షిత్ మీడియాతో, పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయంవల్ల ఉపఖండంలో ఉల్లంఘనకాల ఉద్రిక్తత గురించి ఇండియా ఆందోళన వెలిబుచ్చినట్టు చెప్పారు.

నేటి సమావేశంలో ఈ సమస్యను పరిశీలించడం జరిగిందేగాని, చర్చలు జరుగలేదని ఆయన అన్నారు.

కోర్కెల సాధనకు సత్యాగ్రహం

రాష్ట్రంలోని బర్మా కాందిశీకుల నిర్ణయం

విశాఖపట్నం ఫిబ్రవరి 9— ఈ నెల ఖరులోపల తమ 'కనిస కోర్కెల' తీర్చకపోతే వార్డ్ మెంటు ఎదుట, ఇక్కడ కలెక్టరేట్ ఎదుట రాష్ట్రంలో వుంటున్న సుమారు 80 వేల మంది బర్మాకాందిశీకుల ప్రతినిధులు సత్యాగ్రహం చేస్తారు.

పెద్ద ఊరేగింపు జరిపిన అనంతరం మొన్న జరిగిన బహిరంగ సభలో బర్మా కాందిశీకులు ఈ మేరకు తీర్మానించారు.

కాందిశీకుల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం అర్జునరావు నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని, కాందిశీకుల పరిస్థితుల పరిశీలనకు ఒక సంఘాన్ని నియమించాలని కోరుతూ మెమొరాండం సమర్పిస్తారు.

ఋణాలను ఒక మొత్తంగా చెల్లించాలని, ఇళ్ళ నిర్మాణానికి ఋణాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉండాలని వారు కోరుతున్నారు

గుంటూరులో రాష్ట్ర యువజన కాంగ్రెసుమహాసభలు

ఫిబ్రవరి 24, 25, 26 తేదీలలో

గుంటూరు, ఫిబ్రవరి 8— ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు మహాసభలు ఫిబ్రవరి 24, 25, 26 తేదీలలో గుంటూరులో జరుగుతాయి అఖిల భారత కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు అఖిలభారత యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దాస్‌మున్షీ, పార్లమెంటు సభ్యుడు శ్రీ వాయిలార్‌రవి, అఖిల భారత విద్యార్థి నాయకుడు శ్రీఆర్. కుమారమంగళం, శ్రీఅయిపాల్ రెడ్డి, శ్రీ వసంత నాగేశ్వరరావు ప్రభృతులు పాల్గొంటారని, రాష్ట్రం నలుమూలలనుంచి ప్రతినిధులు, నాయకులు పాల్గొంటారని. యువజన కాంగ్రెసు కార్యకర్తలందరు పాల్గొని జయప్రదం చేయాలని ఇహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కాసు కృష్ణారెడ్డి తెలియజేస్తున్నారు.

పి. సి. సి. వెనుకబడిన వర్గాల విభాగం

ఫిబ్రవరి 12 వ తేదీన ముఖ్యమంత్రిచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— ఇటీవల కొత్తగా ఏర్పాటుచేసిన ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ వెనుకబడినవర్గాల విభాగానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఫిబ్రవరి 12 వ తేదీన గాంధీభవన్‌లో ప్రారంభోత్సవం చేస్తారని కన్వీనర్ శ్రీ తులా ఐదుల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

11వ రాష్ట్రంలో సిమెంట్ కార్మికుల ప్రదర్శనలు

హైదరాబాద్, 9— రాష్ట్రంలోని సిమెంట్ పరిశ్రమల కార్మికులు, యాజమాన్యం అవలంబిస్తున్న వైఖరికి నిరసన సూచకంగా 11 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు, ఊరేగింపులు, సభలు జరుపుతారని ప్రెడ్ యూనియన్ నాయకులు శ్రీయుతులు జి. ఈశ్వర్, ఎ. రఘురాములు నిన్న ఇక్కడ చేసిన ఒక సంయుక్త ప్రకటనలో తెలియచేశారు.

ఇండియన్ నేషనల్ సిమెంట్ కార్మికుల ఫెడరేషన్ ఇచ్చిన ఆదేశాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు వారు పేర్కొన్నారు.

కామారెడ్డిలో కోర్టు భవనాలకు నిధులు

గవర్నర్‌కు న్యాయవాదుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాదు, ఫిబ్రవరి 9— ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఓబులరెడ్డి గవర్నరు పదవీ స్వీకారం తరువాత ప్రథమంగా ఇటీవల నిజామాబాదుజిల్లాలో అధికారిహోదాలో రెండు రోజుల పర్యటన జరిపారు.

మొదటి రోజు ఉదయం కామారెడ్డికి రాగా నెజిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు గవర్నరుకు స్వాగతం చెప్పారు. కామారెడ్డి అడ్వకేట్లు గవర్నరును సందర్శించి, కామారెడ్డి కోర్టు భవనాలకై నిధులు మంజూరుచేయాలని అభ్యర్థించారు.

పోతంపాడు ప్రాజెక్టు రెస్ట్‌హౌస్ చేరుకోగానే, జిల్లా అధికారులు, ప్రాజెక్టు అధికారులు గవర్నరుకు స్వాగతం చెప్పారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. రామగోపాలరెడ్డిలను గవర్నరుకు పరిచయం చేయించ్చారు నాయంత్రం గవర్నరు పోతంపాడు డామ్ సైట్ చూశారు.

నిజామాబాదు మర్చెంట్స్ అసోసియేషన్ ప్రతినిధివర్గ మొకటి అధ్యక్షులు శ్రీ షాదామన్‌దాసు నాయకత్వాన గవర్నరును కలసి, సమర్పించిన మెమొరాండంలో గంజ్ సమీపాన రైల్వే లైనుపై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, బెరిపోస్ అటో ఎక్స్పోర్టు అవశ్యకత కమ్మర్షియల్ టాక్స్ చెక్‌పోస్టుల ఎత్తివేయుట మున్నగు వివరాలు గలవు ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు పార్థి శివయ్య, గోలీ చిదంబర్, శ్యామ్‌సుందర్ జాజు, తదితరులు కలరు.

నిజామాబాదు ఫెర్టిలైజర్ మర్చెంట్స్ అసోసియేషన్ ప్రతినిధివర్గ మొకటి అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డి. వెంకటేశ్వరరావు నాయకత్వాన గవర్నరును కలసి సమర్పించిన మెమొరాండంలో వ్యాపారుల సాధకబాధకాలను వివరిస్తూ యూరియా సంపిణీలో కాంప్లెక్స్ ఎరువులనుకూడా అమ్మించేలాగు ప్రభుత్వంచర్యగైకొనాలని, ఎరువుల డీలర్లవద్ద లక్షలాది రూపాయల ఖరీదుచేసే కాంప్లెక్స్ ఎరువులు నిల్వవున్నవని, దీనివల్ల పెద్ద మొత్తంలో డబ్బు నిలబడిపోయిందని పేర్కొన్నారు.

పోతంపాడు ప్రాజెక్టు, నాల్గవ తరగతి తెలంగాణా స్కీంపై కేంద్ర యూనియన్ ప్రతినిధివర్గం శ్రీ ఎ. చంద్రయ్య నాయకత్వాన గవర్నరును కలుసుకొని ఒక సుదీర్ఘ మెమొరాండం సమర్పించారు. ఇందులో పోతంపాడు ప్రాజెక్టు ఉద్యోగులకు ఆహారధాన్యాల సరఫరా మెరుగుపరచడం, రామసైట్ అసువత్రిలో లేడీ డాక్టర్ నియామకం అప్‌గ్రేడు చేయడం నాల్గవతరగతి ఉద్యోగులకు భూమి, ఇండ్లస్థలాలు మంజూరు చేయడం. ఉద్యోగుల సర్దుబాటులను పర్మినెంటు చేయడం, స్పెషల్ కలెక్టరీలో పనిచేయు నాల్గవతరగతి ఉద్యోగుల రెగ్యులరైజేషన్స్ ఎస్. ఎం. ఇ. పి. యూనిట్, సర్కిల్‌లోని మజ్దూర్ మొకదమ్‌ల రెగ్యులరైజేషన్. నాల్గవ తరగతి ఉద్యోగుల సీనియారిటి మున్నగు కోర్కెలు వున్నాయి.

రేపటివరోజు (ఆదివారం) ఉదయం బయలుదేరి నిజామాబాదుమీదుగా శక్కర్ నగర్ (బోధన్) చేరుకున్నారు.

నిజామాబాద్‌లో ఒక ఖండసారిదక్కెర ఫ్యాక్టరీవద్ద గవర్నరు కొద్దిసేపు ఆగి. ఆ కార్యాలో చేరకు తూకం పరిగా వుందా, లేదా పరీక్షించారు.

శక్కర్‌నగర్‌లో గవర్నరుకు విజాంసాగర్ చేరుకుని, అధికారులను, అనధికారులనుకలసి నిజాంసాగర్ ప్రాజెక్టు అభివృద్ధిపనుల గురించి విచారించారు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు నిజాంసాగర్ నీటిమట్టమును పెంచుటకు తీసుకుంటున్న చర్యలను సవివరంగా గవర్నరుకు వివరించారు.

నాయంత్రం నిజాంసాగరునుంచి హైదరాబాదుకు వెళ్ళిపోయారు.

నిజామాబాదులో త్యాగరాజ ఉత్సవాలు

నిజామాబాదు, ఫిబ్రవరి 9— నిజామాబాదు పట్టణంలో ఈ నెల 16, 17, 18 తేదీలలో త్యాగరాజ ఉత్సవాలు జరిపుటకు ఒక కమిటీ ఏర్పాటుచేశారు. ఈ మూడు దినాలలో ప్రఖ్యాత సంగీత విద్వాంసులు పాల్గొంటారు.

ప్రపంచ తెలుగు మహాసభలను పురస్కరించుకొని, మార్చి నెల రెండవ వారంలో సంగీత నృత్య ఉత్సవాలు నిజామాబాదులో నిర్వహించబడును. ఇందులో పాల్గొనుటకు, వేరే జిల్లాల నుంచి కూడా కళాకారులు పాల్గొంటారు.

సౌదీ అరేబియా మంత్రి హైదరాబాద్ ఆగమనం

హైదరాబాద్, ఫిబ్రవరి 8— సౌదీ అరేబియా రసాయనాలు, సహజ వనరుల శాఖ మంత్రి షేక్ జకీ-ఎ-యమని నేటి నాయంత్రం ప్రత్యేక విమానంలో ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో ఆయనకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆయన మంత్రివర్గ సహచారులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

నేపాల్‌కు వస్తువుల సరఫరా: అడ్డంకులు లేవని భారత ప్రతినిధి వివరణ

ఖట్మండు, ఫిబ్రవరి 9— నేపాల్‌కు పెట్రోలియం ఉత్పత్తుల సరఫరాను ఇండియా నిలిపి వేసింది. నిత్యావసర వస్తువుల సరఫరా బయటి దేశాలలో నేపాల్ వాణిజ్యానికి అవరోధాలు కల్పిస్తున్నదని వస్తున్న వార్తలను ఇక్కడి భారత రాయబార కార్యాలయం ఖండించింది.

రాయబార కార్యాలయం నిన్న సాయంత్రం ఒక పత్రికా ప్రకటన జారీచేస్తూ ఇలాంటి వార్తలు తప్పు అని ఇండో-నేపాల్ సంబంధాలను హానికరమైనవే దురుద్దేశంతో వ్యాపింపజేస్తున్నవని స్పష్టం చేసింది.

నేపాల్ ఛాగోళిక పరిస్థితులనుఇండియా తన స్వార్థానికి వినియోగించుకుంటున్నదని పెట్రోలియం ఉత్పత్తులు, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరాను నిలిపివేయడం ద్వారా ఆదేశంపై వత్తిడి తేవడానికి ప్రయత్నిస్తున్నదని ఇటీవల కొన్ని ఎత్తికా వార్తలు ఆరోపించారు.

క్రితం నెలలో నేపాల్‌కు వెళ్ళవలసిన కొన్ని సరుకులు, రాక్సార్ కస్టమ్స్ చెక్ పోస్టువద్ద కొన్ని రోజులపాటు నిలిచిపోయాయి. ఈసంఘటనకు రాజకీయకారణాలు అపాదిస్తూ పత్రికలు వ్రాశాయి

ఇండియా జారీ నిత్యావసర వస్తువులు ఎంతగానో ఇబ్బంది పడుతూంటున్నప్పటికీ, వీలయినంతమేరకు నేపాల్‌కు సరఫరా చేస్తూనే వచ్చింది. అదికూడా నాధ్యంకాని సమయాలలో సగిసంతమందుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సూచిస్తూ వచ్చిందని పత్రికా ప్రకటనలో రాయబార కార్యాలయం తెలిపింది

1975 సంవత్సరానికి అదనంగా నిత్యావసర వస్తువుల అవసరాన్ని ఇటీవలనే తెలియజేయడం జరిగిందని, ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే అది కేవలం వాణిజ్య వ్యవహారమని, అంతరంగిక అవసరాలు, భవిష్యత్తులో అవకాశాలను పరిగణనలోకి తీసుకుని ఇండియా ఈ విజ్ఞప్తిని పరిశీలిస్తుందని ఆ ప్రకటనలో స్పష్టీకరించారు.

ఎయిరా సదుపాయం విషయం ప్రస్తావించి, కలకత్తా రేవునుంచి సరుకుల రవాణాను సాధ్యమైనంత వేగంగా ఎంపడానికి 1971 ఒప్పందంకింద కృషి జరుగుతున్నదని, సహేతుకమైన ప్రయత్నాలు అన్నింటిని పరిష్కారం చేయడానికి ప్రయత్నం జరుగుతున్నదని ప్రకటనలో తెలియజేశారు.

బాంబు పేలుడులో పాక్ మంత్రి దుర్మరణం

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8— పాకిస్తాన్ వాయవ్య రాష్ట్రం సీనియర్ మంత్రి హయత్ మహ్మద్ ఖాన్ షెర్పో నేడు జరిగిన బాంబు పేలుడు సంఘటనలో మరణించారని పాకిస్తాన్ ఎ. పి వార్తాసంస్థ ప్రకటించింది.

పెషావర్ యూనివర్సిటీ చరిత్ర అధ్యయన పీఠంలో బాంబుపేలినట్టు వార్తాసంస్థ ప్రకటించింది.

అధికారంలోవున్న పాకిస్తాన్ పీపుల్స్ పార్టీకి, ప్రెసిడెంట్‌కు మధ్యవున్న శ్రీ షెర్పో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

వివేకానంద 112 వ జయంతి

కాకినాడలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఫిబ్రవరి 9— స్వామి వివేకానంద 112 వ జయంతి నేడు మొన్న దివ్యజ్ఞాన సమాజ గౌతమ లాడ్జిలో జరిగింది.

సభకు పి ఆర్. కాలేజి సంస్కృతశాఖ అధ్యక్షులు శ్రీహనుమ శ్రీ భావ్యం అప్పలాచార్యులు అధ్యక్షత వహిస్తూ స్వామి వివేకానంద భారతీయ సంస్కృతి, నాగరికతా వాటికలను విశ్వ విశ్వవిధుల వ్యాపింపచేసిన మహనీయుడని, హిందూమతము సంకుచితమైనదికాదని, విశ్వమతమని చాటి చెప్పిన ఆధ్యాత్మిక వేత్తయని అన్నారు.

పి. ఆర్. కాలేజీ రిటైర్డు ప్రిన్సిపాల్ శ్రీ పిరాల శ్రీరామం మాట

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండరు నోటీసు

నెం. 12462/ETI3/74-75 తేదీ 23-1-75

ఈ దిగువ పేర్కొనబడిన పనికి లంపసం కంట్రాక్టు పద్ధతిపైన సూపరింటెండింగ్ ఇంజినీర్, హైదరాబాద్ రహదార్లు మరియు భవనములు, యూరల్ సర్కిల్ వారిచే సీలు వేసిన టెండర్లు నమోదు చేయబడిన, అర్హులైన కంట్రాక్టర్లనుంచి మరియు పేరు పొందిన కంట్రాక్టు కంపెనీలనుండి 7-3-75 తేది సాయంత్రము 3.00 గంటలవరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 3.30 గంటలకు తెరువబడును.

క్ర. నెం.	పని పేరు	ప్రతమదరావతు సొమ్ము	దరావతు సొమ్ము కట్టవలసినవారి పేరు	అమ్మకపు పన్నుతో పాటు టెండరు పత్రముల ఖరీదు	పని పూర్తి చేయు కాలము
1.	మహబూబ్‌నగర్ జిల్లాలో పనపర్తి దవిజులో కొల్లాపూర్ యాపల్ రోడ్డుపై కి.మీ. 14/4 నుండి 33/0 వరకు స్పెషల్ రిపేర్స్ చేయుట కొరకు	8,400	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్లు మరియు భవనములు పనపర్తి	20-35	[illegible]

టెండరు ప్రతులకొరకు దరఖాస్తులను సూపరింటెండింగ్ ఇంజనీర్, హైదరాబాద్ రహదార్లు మరియు భవనములు, యూరల్ సర్కిల్ వారికి టెండరు పత్రముల ఖరీదును "882 Cash remittance and adjustment between Officer rendering Accounts the same A.G.P.W. Remittances III other remittances (B) item adjustable by P. W. amount towards Cost of tender documents of S. R to KOLLAPUR - YARARLA, K.M. 14/4 to 33/0 in favour of Executive Engineer (R & B) Wanaparthy" ఖాతాకు జమకట్టబడిన ధృవపత్రమును తారీకు 25-2-75 నాటికి సాయంత్రము 5.00 గంటల లోపుగా సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయమునకు చేరునట్లు పంపవలెను. టెండరుపత్రములు సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో 1-3-75 నాడు ఆఫీస్ పనిచేయు కాలమందు పొందవచ్చును.

సూపరింటెండింగ్ ఇంజనీర్‌గారు ఏ కారణము తెలుపకయే ఏ టెండరును గాని, అన్ని టెండర్లనుగాని తిరస్కరించు అధికారమును కలిగియున్నారు.

ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జమకట్టిన సొమ్మును తిరిగి ఇవ్వబడదు.

యల్. జె. రెడ్డి,
సూపరింటెండెంగ్ ఇంజనీయర్,
హైదరాబాద్ రహదార్లు మరియు భవనములు,
యూరల్ సర్కిల్, హైదరాబాద్.

151/Advt/75/1-2-75

వర్గీకృత ప్రకటనలు

పుస్తకములు

మాహ పురాణము

భక్తికి, ముక్తికి, మాఘమాసములో చదువదగిన పెద్దగ్రంథము. వెల రు. 3.50 పోస్టేజి అదనం. బాలసరస్వతీ బుక్ డిపో, మద్రాసు-1

కావలెను

1. టూరింగ్ డ్యూటీకొరకు క్వాలిఫైడ్ మెట్రిక్యులేట్ నర్సులు ముగ్గురు కావలెను. తెలుగు, ఇంగ్లీషు, హిందీ మరియు ఉర్దూ భాషలు కలిగివుండుట అవసరము. భోజన వసతులతో నెలకు రు. 200/-లు జీతము
2. క్యాంప్ హాస్పిటల్ కొరకు ఆఫీసు ఇన్‌ఛార్జి కావలెను. అర్హత: యం.ఎ., ఉచిత భోజన వసతులతో సహా జీతము నెలకు రు. 200/-లు హిందీ మరియు తెలుగు భాషలు తెలిసివుండుట ముఖ్యం.
3. క్యాంప్ హాస్పిటల్‌కు రిటైర్డు ఆఫీసరు కావాలి నెలకు రు. 400/-లు జీతము వరకు. ఈ పంచాయితీ పర్సంగారిచే తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4 గం॥లకు టెండర్లు తెరువబడును. టెండరు ధరావతు చెల్లించవలసిన దరఖాస్తులు నిరాకరింపబడును. పనులు పూర్తి చేయు కాలము ది 31-5-75 వరకు. టెండరు పరతులు తదితర విషయములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనదగును.

పనియొక్క వివరములు

1. K. క్రిష్ణారావుగారి. యాదవరాజుల; మహమ్మదీయుల. మరియు రజకుల బజార్లకు రబ్బీషు వేయుట.
   ఎస్టిమేటు మొత్తము రు. 2700/-
   చెల్లించవలసిన ధరావతు రు. 135/-
2. హరిజన మరియు క్రైస్తవ బజారులకు రబ్బీషువేయుట
   ఎస్టిమేటు మొత్తము రు. 3300/-
   చెల్లించవలసిన ధరావతు రు. 165/-
3. పంచాయితీ ఆఫీసు నుండి హరిజన చర్చివరకు. కాపులంతుల రోడ్డు. D బస్తీ వరకు ఇంటినుండి Ch రాఘవయ్య ఇంటివరకు గల మెటలీరోడ్డు రిపేరు చేయుట.
   ఎస్టిమేటు మొత్తము రు. 4900/-
   చెల్లించవలసిన ధరావతు రు. 245/-
4. జిల్లాపరిషత్ రోడ్డునుండి A. సూర్యప్రకాశరావు యింటివరకు. మరియు G. లక్ష్మీనారాయణ యింటివద్ద నుండి A. బసవయ్య యింటివరకుగల మెటల్ రోడ్డు రిపేరు చేయుట.
   ఎస్టిమేటు మొత్తము రు. 4400/-
   చెల్లించవలసిన ధరావతు రు. 220/-
5. హరిజన చర్చి నుండి తూర్పుగా అరెమండ వీరయ్య చేసువరకు క్రొత్త మెటల్ రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తము రు. 4400/-
   చెల్లించవలసిన ధరావతు రు. 220/-
6. చుండూరు పోస్టుడొంక కాపులంతుల పాతమెటల్ రోడ్డునుండి D. రామచంద్రరావు చేసువరకు క్రొత్తమెటల్ రోడ్డు వేయుట
   ఎస్టిమేటు మొత్తము రు. 4800/-
   చెల్లించవలసిన ధరావతు రు. 240/-

అరెమండి అప్పయ్య,
సర్పంచ్.
ది 3-2-'75

కావలెను

ఏజెంట్లుగా 20-30 వయస్సు మెట్రిక్ నుండి డిగ్రీ విద్య. తప్పనివారు రు.150/- రు 200/-లపై జిల్లా కేంద్రాలలో కావాలి. ద్యాటా. టి.ఏ. గలదు. దరఖాస్తుతో అడ్రస్ వ్రాసిన 25 పైసల కవర్ చేర్చి 20-3-75న. లోగా "దేశవాణి" గుంటూరుకు పంపించి, ప్రాస్పెక్టస్ పొంది పంపి పంపాలి. నియమింపబడేవారికి ఒక చార్జీ ఇవ్వబడును.

టెండరు నోటీసు

గ్రామపంచాయితీ కార్యాలయము
పెదగాదెలవర్రు

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా పెదగాదెలవర్రు గ్రామ పంచాయితీ యేరియాలో ఈ క్రింది పనులు చేయుటకు కంట్రాక్టరులనుండి సీల్డు టెండర్లు ది 18-2-75వ తేదీ సాయంత్రము 3 గం॥ కావాలి నెలకు రు 400/-లు జీతము వరకు ఈ పంచాయితీ పర్సంగారిచే తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4 గం॥లకు టెండర్లు తెరువబడును. టెండరు ధరావతు చెల్లించవలసిన దరఖాస్తులు నిరాకరింపబడును పనులు పూర్తి చేయు కాలము ది 31-5-75 వరకు. టెండరు పరతులు తదితర విషయములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనదగును.

పనియొక్క వివరములు

1. K. క్రిష్ణారావుగారి. యాదవరాజుల; మహమ్మదీయుల. మరియు రజకుల బజార్లకు రబ్బీషు వేయుట.
   ఎస్టిమేటు మొత్తము రు. 2700/-
   చెల్లించవలసిన ధరావతు రు. 135/-
2. హరిజన మరియు క్రైస్తవ బజారులకు రబ్బీషువేయుట
   ఎస్టిమేటు మొత్తము రు. 3300/-
   చెల్లించవలసిన ధరావతు రు. 165/-
3. పంచాయితీ ఆఫీసు నుండి హరిజన చర్చివరకు. కాపులంతుల రోడ్డు. D బస్తీ వరకు ఇంటినుండి Ch రాఘవయ్య ఇంటివరకు గల మెటలీరోడ్డు రిపేరు చేయుట.
   ఎస్టిమేటు మొత్తము రు. 4900/-
   చెల్లించవలసిన ధరావతు రు. 245/-
4. జిల్లాపరిషత్ రోడ్డునుండి A. సూర్యప్రకాశరావు యింటివరకు. మరియు G. లక్ష్మీనారాయణ యింటివద్ద నుండి A. బసవయ్య యింటివరకుగల మెటల్ రోడ్డు రిపేరు చేయుట.
   ఎస్టిమేటు మొత్తము రు. 4400/-
   చెల్లించవలసిన ధరావతు రు. 220/-
5. హరిజన చర్చి నుండి తూర్పుగా అరెమండ వీరయ్య చేసువరకు క్రొత్త మెటల్ రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తము రు. 4400/-
   చెల్లించవలసిన ధరావతు రు. 220/-
6. చుండూరు పోస్టుడొంక కాపులంతుల పాతమెటల్ రోడ్డునుండి D. రామచంద్రరావు చేసువరకు క్రొత్తమెటల్ రోడ్డు వేయుట
   ఎస్టిమేటు మొత్తము రు. 4800/-
   చెల్లించవలసిన ధరావతు రు. 240/-

అరెమండి అప్పయ్య,
సర్పంచ్.
ది 3-2-'75

వేలము మరియు టెండరునోటీసు

కృష్ణాజిల్లా పామర్రు గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ దిగువ పదిహరి చినవి ది. 21-2-75 శుక్రవారము మధ్యాహ్నం గం॥ 1.00 ల నుండి పంచాయితీ ఆఫీసు భవనమునందు ఈ దిగువ పంతకము చేసిన వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలం వేయబడును. పాటలో పాల్గొనదలచినవారు ముందుగా తగిన ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలయును.

మరియు అదే రోజు సాయంత్రము గం॥ 3.30 ల వరకు ఈ దిగువ సుంకహరించినవి సవరణ చేయుటకు నీలువేయబడిన టెండర్లు తీసికొనబడి అదేరోజు సాయంత్రము గం॥ 4.00 లకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. మిగిలిన వివరములు ఈఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొనవచ్చును.

వివరములు

1. 1975-76 సం॥కు మార్కెట్ ఆఫీసు, మటన్‌మార్కెట్టుగదులు, కాడివెట్లు, కొబ్బరివెట్లు చింతవెట్లు మామిడివెట్లు వలపాయము, జమ్ము తామరాకులు మరియు 1974-75 సం॥పు కలెక్షన్లు ఎదురు పాత దినపత్రికలు మార్కెట్ ఆఫీసులకు రు 400-00 మిగిలిన అయిటములకు ప్రతి ఒక్కదానికి రూ 10-00లు ధరావతు చెల్లించవలెను.
2. 1975-76 సం॥కు కిరణనాయిలు, అగ్గిపెట్టెలు సప్లయి చేయుట. ధరావతు రు. 20-00 లు
3. 19-6-76 సం॥కు సైట్ సాయిలు బండిని లాగుటకు ఎద్దులేక దున్న మరియు డ్రైవరును సప్లయి చేయుట ధరావతు రూ 25-00లు.

(సం) కె. అప్పారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పామర్రు గ్రామపంచాయితీ.

"విద్యతోపాటు క్రమశిక్షణ"

ఆర్మూరు సభలో రాష్ట్ర విద్యామంత్రి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాదు, ఫిబ్రవరి 9— కాలేజీలు, యూనివర్శిటీలలో విద్యనభ్యసించుటవల్ల యువకులలో విద్యతోపాటు క్రమశిక్షణకూడా అలవడుతుందని, రాష్ట్రప్రభుత్వం విద్యా పద్దుపై 100 కోట్ల రూపాయలు ప్రతి ఏడాది ఖర్చు పెడుతున్నదని, ఇట్టి సదవకాశాన్ని యువకులు ఉపయోగించుకొని అభివృద్ధి పొందవలెనని, ఆర్మూరు 'కాలేజిదే' సభలో విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసిస్తూ విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు వక్కాణించారు. విద్య నభ్యసించి తదుపరి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు.

విద్యుత్ శాఖామంత్రి శ్రీ జి. రాజారాం తమ అధ్యక్షోపన్యాసంలో విద్యార్థుల రాజకీయాలకు దూరంగా వుండి, విద్య నభ్యసించడంలో తమ శక్తి నంతటిని వినియోగించవలని చెప్పారు.

కళలు నేటి సమాజంలో శాంతి, అభ్యుదయాన్ని తేగడమేకాక, ప్రపంచంలోని వివిధదేశాల మధ్య సుహృద్భావం, స్నేహం పటిష్టం చేయగలవని, నిటరాజ రామయ్యపంతులు అన్నారు.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాసరావు అతిథులకు స్వాగతం చెప్పగా విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ టి. నరసయ్య రిపోర్టు నివేదికను చదివారు కార్యదర్శి శ్రీ ఎన్. ప్రతాపరెడ్డి వందన సమర్పణ చేశారు.

సుబ్బారెడ్డి మెమోరియల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

స్వర్గీయ కె. సుబ్బారెడ్డి మెమోరియల్ రెండవ వార్షిక బాల్ బ్యాడ్మింటన్ పోటీలు బోధన్ తాలూకా మోసిరా గ్రామంలో ఇటీవల నిర్వహింపబడినవి. బోధన్ తహసీల్దారు శ్రీ కటోలా ప్రారంభోత్సవం చేశారు. 28 పుల్ టీములు, 32 డబుల్సు టీములపై పోటీలలో పాల్గొనినవి.

కరీంనగరకు చెందిన మెడికల్ క్రికెటేషన్ క్లబ్ టీమ్ రోలింగ్ ట్రాఫీను, బోధన్ లాల్‌బహదూర్‌శాస్త్రి మెమోరియల్ క్లబ్ డబుల్స్ షీల్డును గెల్చుకున్నవి

బహుమతుల ప్రదాన ఉత్సవానికి శ్రీ సి. ఎన్. ప్రకాశరావు అధ్యక్షత వహించారు. శ్రీ బి. కృష్ణారెడ్డి అతిథులకు, క్రీడాకారులకు స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి సూచనకు నక్సలైట్ నాయకుడు శ్రీ సత్యమూర్తి తిరస్కృతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 9— దౌర్జన్య చర్యలు విరమిస్తే నక్సలైట్లకు క్షమాభిక్ష పెట్టడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చేసిన సూచనను విశాఖపట్నం సెంట్రల్ జైలులో శ్రీ కె. జి. సత్యమూర్తి నాయకత్వాన వున్న నక్సలైట్లు మొన్న త్రోసిపుచ్చారు.

పార్వతీపురం నక్సలైట్ కుట్రకేసు విచారిస్తున్న సెంట్రల్ అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టులో విన్న ఒక ప్రకటన చేస్తూ ఆ సూచనను అంగీకరించటమంటే, సాయుధపోరాటం జరుపుతున్న రైతాంగానికి ద్రోహం చేయడమేనని శ్రీ సత్యమూర్తి అన్నారు. తమ సాయుధ పోరాటాన్ని పోరాటాల ద్వారా ప్రజల్ని సమీకరించి కొనసాగిస్తామని ఆయన చెప్పారు.

త్వరలో కర్నూలులో స్టేడియం ఏర్పాటు

జిల్లా కలెక్టర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, ఫిబ్రవరి 9— ఈతల పోటీలలోను గ్రామీణ హాకీ పోటీలలోను కర్నూలు పేరు సంపాయించుకున్నదని, ఇప్పుడు క్రికెట్‌లో కూడా తన ప్రతిభను చూపించిందని జిల్లా కలెక్టర్ శ్రీ కె. కోపర్‌రామ్ ఫార్మాస్యూటికల్ రిప్రజెంటేటివ్‌ల రోలింగ్ షీల్డ్ క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచి పెడుతూ ఇటీవల పేర్కొన్నారు.

కర్నూలులో స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే అది నిర్మాణం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరరెడ్డి ఈ ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు శ్రీ వెంకటరావు నివేదిక సమర్పిస్తూ, ఈ పోటీలలో ఎనిమిది జట్లు పాల్గొన్నాయని. 88.11 జట్టు రోలింగ్ ట్రాఫీ గెలుచుకొన్నదని, కర్నూలు మెడికల్ 11 జట్టు రన్నర్సుగా వచ్చిందని తెలియజేశారు.

ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా శ్రీ దీనబంధు, ఉత్తమ బౌలర్‌గా శ్రీ మురళీధర్, ఉత్తమ క్రీడాకారుడుగా శ్రీ మల్లారెడ్డి బహుమతులు అందుకొన్నారు.

శ్రీ శేషాద్రి వందనసమర్పణ చేశారు.

నర్సులకు సర్టిఫికెట్ల ప్రదానం

కర్నూలులోని జనరల్ ఆసుపత్రిలోని నర్సులకు పట్టాల ప్రదానోత్సవం మొన్న ఇక్కడ జిల్లా సెషన్సుజడ్జి శ్రీ నారాయణస్వామి అధ్యక్షతన జరిగింది.

నర్సింగ్ ఇన్‌స్టిట్యూట్ ట్యూటర్ కుమారి సుశీలాదేవుదాస్ తమ నివేదికలో ఎక్కువమంది నర్సులకు శిక్షణ ఇవ్వాలని, ప్రస్తుత సంఖ్య చాలా తక్కువగా వుందని, కనీసం 150 మందికి శిక్షణ ఇవ్వాలని చెప్పారు.

ఆస్పత్రి సూపరింటెండెంట్ సరోజిని శ్రీమతి హరిశ్చంద్రదాస్ శిక్షణ పూర్తి చేసిన 12 మంది బాలికలకు సర్టిఫికెట్లు పంచి పెట్టారు.

కుమారి అహల్యకు డాక్టరు హరిశ్చంద్రదాస్ ప్రత్యేక బహుమతి ప్రదానంచేశారు.

శ్రీ ఇ. వి. రెడ్డి వందన సమర్పణ చేశారు.

తరువాత నర్సుల సంఘం అధ్యర్యాన జరిగిన ప్రత్యేకసభలో ఉద్యోగం నుంచి విరమిస్తున్న ఇద్దరునర్సులు శ్రీమతి సిరాజ్, శ్రీమతి జ్ఞానప్రకాశంలకు సన్మానం చేశారు. ఆ ఇద్దరికి స్టీలు పాత్రలను బహూకరించారు. ఆ బహుమతులను డాక్టరు హరిశ్చంద్రదాస్ పంచిపెట్టారు.

గిద్దలూరు మండల క్రీడోత్సవాలు

గిద్దలూరు, ఫిబ్రవరి 9—ప్రకాశం జిల్లా గిద్దలూరు మండల క్రీడోత్సవాలు ఇటీవల జరిగాయి. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల అటల పోటీలకు శ్రీ ఎం. కేశవరెడ్డి పతాకావిష్కరణ గావించగా, శ్రీ వి. బాలకృష్ణారెడ్డి ప్రారంభోత్సవంచేశారు, బాలుర అటల పోటీలకు శ్రీ అర్. వి. రమణయ్య పతాకావిష్కరణ చేయగా శ్రీ ఎం. భాస్కరరెడ్డి ప్రారంభోత్సవంచేశారు.

క్రీడల అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ యం. భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ యస్. చంద్రపాల్ బహుమతులను పంచారు. శ్రీయుతులు డి. బాలసుబ్బారెడ్డి, యం. వి. నారాయణ, కె. శ్రీరాములు, అల్‌ఫ్రెడ్, రమణయ్య ప్రసంగించారు. శ్రీ టి వి వీరయ్య వివేదికను సమర్పించారు. వినోద కార్యక్రమాలతో సభ ముగిసింది. శ్రీ బ్రహ్మారావు వందన సమర్పణ చేశారు

ఊరేగింపు

భూమిశిస్తు రెట్టింపు, వాణిజ్య పంట లపై క్రొత్తగా పన్నుల విధింపు, నీటి పారుదల సెస్సును తిరిగి అయిదు సంవత్సరాలు పొడిగిస్తూ గవర్నరు ఆర్డినెన్సు జారీచేసిన మూడు ఆర్డినెన్సులకు నిరసనగా జిల్లా జనసంఘ అధ్యక్షులు శ్రీ ఎ. కుప్పుస్వామి, సహాయ కార్యదర్శి శ్రీ వి. రాములు, శ్రీయుతులు బి. వి. సుబ్బారావు, అర్. మల్లారెడ్డి దాదాపు 50 మంది కార్యకర్తలతో పురవీధులగుండా ఊరేగింపు జరిపారు. వారు ఆర్డినెన్సుల ఉపసంహరణ, లెవీ ధాన్యానికి గిట్టుబాటు ధర, అధిక ధరలను అదుపులో పెట్టాలని నినాదాలు చేశారు. తహశీల్దారు శ్రీ ఎన్. ఎ. రహీమ్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.

హుజూరాబాద్‌లో సంగీత నృత్య ప్రదర్శన

హుజూరాబాద్, ఫిబ్రవరి 9—హుజూరాబాద్ లయన్స్ క్లబ్ సహాయార్థమై హైదరాబాద్ ఫిలిం టాలెంట్స్ గిల్డువారిచే గొప్ప సంగీత నృత్య ప్రదర్శన స్థానిక నళిని సుదర్శన్ టాకీసులో గత రెండవ తేదీన జరిగింది. ముఖ్య అతిథి లయన్స్ జోనల్ చెయిర్మన్ లయన్ దాట్లు కె. పి రెడ్డి పాల్గొన్నారు. శ్రీ నెరెళ్ళ వేణుమాధవ్, ధ్వన్యనుకరణ ప్రదర్శించారు. శ్రీయుతులు కె. బి. కె. మోహనరాజు నర్సిహామూర్తి, ప్రసాద్ పరిశి. శ్రీమతులు శోభారాణి, కామేశ్వరి, కె. రాధ సంగీత నృత్య ప్రదర్శనలలో పాల్గొని ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేశారు.

తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ భవనం

పి.ఆర్. కాలేజి స్థలంలో నిర్మాణానికి అనుమతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఫిబ్రవరి 9—తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సమావేశం మొన్న మధ్యాహ్నం సంస్థ అధ్యక్షులు శ్రీ కె.వి. కొండలరావు అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ వేమూలపల్లి చంద్రశేఖరరావు ప్రవేశపెట్టిన 1975-76 బడ్జెట్‌ను చర్చ అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు.

కాకినాడలో జిల్లా గ్రంథాలయ సంస్థకు కేటాయించిన ప్రస్తుతం సూపర్‌బజారు ప్రక్కన గల పి ఆర్. కాలేజికి సంబంధించిన స్థలంలో కి ప్రవేశించి. భవన నిర్మాణ కార్యక్రమం చేపట్టటకు అనుమతించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెల్పారు.

1975-76 బడ్జెట్ సంగ్రహ స్వరూపం- ఆదాయ అంచనా: ప్రారంభ నిల్వ 6 లక్షల రూపాయలు. రైట్రిరీ సెస్సులద్వారా 3 లక్షల రూపాయలు, ప్రభుత్వ మంజూరు 3 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి 1973-74 సంవత్సరం బాపతు రావలసిన బకాయిలు 4,64,564-50. పాత పేపర్లు, పీరియాడికల్సు అమ్మకంద్వారా 15 వేల రూపాయలు, ఇన్వెస్టుమెంటులపై వడ్డీ 10 వేల రూపాయలు పుస్తకాల రికవరీ చేయడం ద్వారా వచ్చినది 3 వేల రూపాయలు. ఖర్చు అంచనాలు కొన్నాయి. ఎలవెన్సులు 5 లక్షల 20 వేల రూపాయలు. గ్రాట్యుటీ 4 వేల రూపాయలు. బుక్ డిపాజిట్ సెంటర్ నిర్వాహకులకు రెమ్యునరేషన్ 10వేల రూపాయలు. ప్రయాణపు ఖర్చులు 15 వేల రూపాయలు, అద్దెలు, పన్నులు 40 వేల రూపాయలు, పోస్టేజి 5 వేల రూపాయలు, స్టేషనరికి 6 వేల రూపాయలు. టెక్నికల్ స్టేషనరీ 3వేలు. ప్రింటింగ్ అండ్ పారమ్స్‌కు 2వేలు ఇడిర పద్దులకు 6 వేలు. విద్యుద్దీపాలకు ఖర్చులు 6 వేలు. పారితోషికానికి 5 వేలు, బైండింగ్ మెటీరియల్‌కు 6 వేలు, పీదర్ ఖర్చులకు 5 వందలు టెలిఫోన్ ఛార్జీలు రెండు వేలు. పీరియాడికల్సుకు 60 వేలు, బిల్డింగ్ బాగుచేతలకు ఏడు వేలు, విరాళాలు ఎచివేలు, లెక్చర్సు, క్లాసులు ఎర్పాటుచేయుటకు నాలుగు వేలు. పుస్తకాలు కొనుగోలుకు ఒక లక్ష 49 వేలు. ఫర్నిచరీకు 25 వేలు ట్యూబ్ లైట్స్‌కు వెయ్యి రూపాయలు ఫిలింప్రొజక్టర్ ఎక్విప్‌మెంటుకు ఐదు వేలు కేటాయించబడినవి.

గ్రంథాలయ సంస్థ వార్షికోత్సవం ఏప్రిల్ నెలలో జరుపుటకు. ఈ సందర్భంగా సావనీర్‌ను ప్రచురించుటకు సంస్థ అధ్యక్షులు శ్రీ కె. వి. కొండలరావు అధ్యక్షులుగా 5 గురు సభ్యులతో ఒక కమిటి ఏర్పడింది.

గ్రంథాలయ సంస్థకు జిల్లాలోని పంచాయతీలు, పురపాలక సంఘాల నుండి నాలుగున్నర లక్షల రూపాయలు వసూలు అయినప్పటికి ప్రభుత్వం చట్టప్రకారం వసూలు అయిన మొత్తానికి తక్కువకాని మొత్తం ఇవ్వవలసివుండగా 90 వేలు మాత్రమే ఇచ్చారు. కాబట్టి సంస్థ వసూలుఅయిన మొత్తానికి సమానమైన మొత్తం వెంటనే మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

కాకినాడలో సంగీత, నాటికల పోటీలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఫిబ్రవరి 9— విద్యార్థి సీ. విద్యార్థులలో గర్భితమైన కళాత్మకను, సృజనాత్మక శక్తిని వెలికితీసి భావి భారత కళాకారులుగా రూపొందించుటకు పోటీలు మిక్కిలి ఉపయోగపడగలవని, పోటీలలో పాల్గొనడంవల్ల స్పోర్టివ్ స్పిరిట్ కూడా విద్యార్థులకు అలవడగలదని మొన్న ఉదయం ఇక్కడ తూర్పు గోదావరి జిల్లా పరిషత్ హాలులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిసీ. విద్యార్థుల సంగీత, నాటికలపోటీ ప్రదర్శనోత్సవాలను ప్రారంభిస్తూ కలెక్టర్ శ్రీ సి. ఎస్. రంగాచారి ఉద్ఘాటించారు.

సభకు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. టి. పి. టి కె. సత్యనారాయణరావు అధ్యక్షత వహిస్తూ తూర్పు గోదావరి జిల్లా కళా, సాహిత్య, సాంస్కృతిక, విద్యా, వైద్య, వైజ్ఞానిక రంగాలలో రాష్ట్రంలో ఎప్పుడూ ప్రత్యేకతను సంతరించుకున్నదని, భావితరాలలో కూడా ఈ సాంస్కృతి వారసత్వము కొనసాగుటకు ఇటువంటి పోటీలు దోహదం చేయగలవనే ఉద్దేశ్యంతో జిల్లా పరిషత్ ప్రతి సంవత్సరం అయిదురోజుల పాటు వీటిని నిర్వహిస్తున్నదని తెల్పారు

లోలత జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ వి పాపారావు స్వాగతం పలికారు.

ఈ పోటీలు 10వ తేదీవరకు జరుగురాయి అఖరురోజున ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎం ఆర్. అప్పారావు బహుమతి ప్రదానం చేస్తారు.

"జనసాహితి" కథానికలపోటీ

హుజూరాబాద్, ఫిబ్రవరి 9— స్థానిక "జనసాహితి" సాహిత్య సాంస్కృతికసంస్థ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సమసమాజాన్ని కాంక్షించే ప్రతిభాశీల రచయితలకు కథానికల పోటీని నిర్వహించుచున్నారు.

మహాకవి శ్రీ శ్రీ ఆవిష్కరించే వార్షిక సంచికలో ఉత్తమ ఎంట్రీ ప్రచురిస్తారు.

ఒక రూపాయి ఎంట్రీ ఫీజుతోబాటు రచనలన్నీ "జనసాహితి కన్వీనర్, కేరాఫ్ మహ్మద్ ఉమర్, హుజూరాబాద్, కరీంనగర్ జిల్లా"కు ఫిబ్రవరి 15వ తేదీలోగా పంపించాలి.

తిరుపతిలో మంచినీటి వసతులకు చర్యలు

చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి ఆదేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, ఫిబ్రవరి 9— తిరుపతిలో మంచినీటి కొరతను ఎదుర్కొనడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందని చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ఆదేశించినట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

రెండు రోజుల క్రితం తిరుపతిలోని పత్రికలవారు, ఇతరులు ముఖ్యమంత్రిని కలుసుకొని, తిరుపతిలో మంచినీటి కొరత పరిస్థితిని వివరించినప్పుడు ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు.

అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రజలు విరాళం ఇవ్వాలని మునిసిపల్ అధికారులు పట్టుబడుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా. అటువంటి అత్యవసర పరిస్థితులలో విరాళాల సమస్య తలెత్తదని, ప్రభుత్వం దుర్భిక్ష నివారణ కార్యక్రమాలను చేపట్టినప్పుడు ప్రజలను విరాళాలు ఇవ్వమని కోరటం లేదని శ్రీ వెంగళరావు చెప్పారు.

కాలేజీవారు ఏక్ దిన్ కా సుల్తాన్ నాటికను ప్రదర్శించారు.

ఉత్సవాలు నిర్వహించిన రంగ రాయ మెడికల్ కాలేజి విద్యార్థి సంఘంవారు అన్ని ప్రదర్శనలలో పాల్గొన్నప్పటికి వారు ఏ ఒక్కదానిలోను పోటీ చేయలేదు. పోటీ విజేతలకు శ్రీమతి సీతమ్మ సుబ్బారెడ్డి బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ పి. ఆర్. ప్రసాద్ రెడ్డి బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ పి. ఆర్. ప్రసాద్ కొనసాగాయి. అఖరున రంగా మెడికల్ వందన సమర్పణ చేశారు.

4.42 లక్షల టన్నుల కాకిరాయి ఎగుమతి

జనవరిలో విశాఖ రేవునుంచి

విశాఖపట్నం, ఫిబ్రవరి 9— విశాఖపట్నం రేవునుంచి 17 నౌకలలో గత జనవరి నెలలో 4 42,638 టన్నుల కాకిరాయి ఎగుమతి చేసినట్టు అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. గత జనవరిలో రేవు కార్మికులు సమ్మె చేసినప్పటికీ ఈ ఎగుమతి సాధించినట్టు రేవు అధికారులు తెలియజేశారు. 1974 సంవత్సరంలో ఇంతకు ముందు తొమ్మిది నెలలో ఎగుమతి చేసిన దానితో పోల్చితే, ఇది రికార్డు సాధించినట్టు వారు తెలియజేశారు.

మార్కాపురం
ఎస్. వి. కె. పి. కాలేజి

మార్కాపురం, ఫిబ్రవరి 9— మార్కాపురం వాసవి కన్యకాపరమేశ్వరి అప్పన్న, సైన్సు, కామర్సు కళాశాల కమిటీకి కమిటీ పంశపారంపర్య అధ్యక్షులు శ్రీ యక్కలి దాలరత్నం ఎన్నికల నిర్వహణాధికారిగా వుండి ఇటీవల ఎన్నికలు జరిపించారు. ఎన్నికలలో ఈ క్రింది వారు ఎన్నికయ్యారు:

కార్యదర్శి శ్రీ ఇమ్మడిశెట్టి సోమశేఖర శెట్టి. ఉపాధ్యక్షులు శ్రీ పాలువాయి వెంకటదాసయ్య. సహాయ కార్యదర్శి శ్రీ కివాపురం సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీ మోదాల శివయ్య. సభ్యులు సర్వశ్రీ తదువర్తి వెంకటసుబ్బయ్య, జి. వెంకటేశ్వర్లు, యక్కలి రామయ్య, పాధుర్తి రామయ్య, పూటుకూరి సుబ్

ఆసియా 75, బ్రహ్మాండమైన అంకెల పోటీ

ఎంట్రీ ఫీజు లేదు—సుమారు ఒక వెయ్యి బహుమతులు పంచబడుతున్నవి
అదృష్టము మీ కోసము వేచివున్నది.

సహాయమునకు 60 మొత్తంగలనమూనా

19	18	23
24	20	16
17	22	21

మొదటిబహుమతి: ఒక రాజదూత్ మోటార్ సైకిల్ లేక హెలిజన్ సెట్; 2వబహుమతి: ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమేటిక్ కెమెరా. 3వ బహుమతి: జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్సు ధర రు. 260/-లో సగం ధర. ప్రతి కుటుంబము నకు జీవితకాలపుబహుమతి. ప్రమోటర్ల తీర్మానం భాయమైనది. 17 (పదిహేడు) నుంచి 25 (ఇరువదిఅయిదు) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డంగా, అయిమూలగాఎటుకూడినా మొత్తం 63 (అరువదిమూడు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై ఖాళీ గడులను పూరించాలి. ఎంట్రీలకు సాధా కాగితం ఉపయోగించాలి. గెలుపొందినవారు బహుమతికి సంబంధించిన పోస్టేజీ, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించాలి. ఫలితములకొరకు ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో వంపాలి 45 పైసల పోస్టలు స్టాంపులు పంపాలి.

ఆఖరి పోస్టింగ్ తేదీ : 27—2—75 ఫలితం తేదీ : 28—2—75

WIRELESS CORPORATION (AJV) Gandhi Nagar, Delhi-31.

టేబుల్ టెన్నిస్‌లో స్వీడన్ సెమీ ఫైనల్స్‌కు చేరిక

కలకత్తా ఫిబ్రవరి 9—ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలలో నేడు ఒకదశలో 0-2తో వెనుకబడివున్న స్వెత్లింగ్ కప్ ప్రస్తుత విజేతలు స్వీడన్. ఆ తర్వాత అద్భుతంగా ఆడి, పోటీ మొత్తం యూనియన్‌ను 5-2 తేడాతో ఓడించి సెమీఫైనల్స్‌కుచేరుకున్నది.

ఫైనల్స్‌కు చేరుకునే పోటీలో స్వీడన్ ఎలీయమైన చైనాలో తడబడవలసివున్నది, మరో నిమి ఫైనల్స్‌లో చెకోస్లావాకియా, యుగోస్లావియాలమధ్య పోటీ జరుగుతుంది.

మహిళల క్రికెట్ పోటీ

పూనా. ఫిబ్రవరి 9— నేడు మూడవ రోజున ఇక్కడ జరుగుతున్న తొలి మహిళల క్రికెట్ పోటీలో ఆస్ట్రేలియా తన రెండవ ఇన్నింగ్స్‌లో లంచ్ సమయానికి వికెట్ నష్టానికి 62 పరుగులు చేసింది. అంతకుముందు ఇండియా తన మొదటి ఇన్నింగ్స్‌లో 146 పరుగులకు ఆలౌట్ అయింది.

మెల్‌బోర్న్ టెస్టు

మెల్‌బోర్న్, ఫిబ్రవరి 9— ఇక్కడ జరుగుతున్న ఆరవది, ఆఖరుది అయిన క్రికెట్ టెస్ట్‌లో నేడు రెండవ రోజు టీ విరామసమయానికి ఇంగ్లండు మూడువికెట్ల నష్టానికి 193 పరుగులు చేసింది. ఆస్ట్రేలియన్ ఫాస్ట్‌బౌలర్ లిల్లీ నేడు కాలికి దెబ్బవల్ల ఆడలేదు. థాంప్సన్ ఈ టెస్ట్‌లో లేడు.

వాలీబాల్ పోటీ

పాలై, ఫిబ్రవరి 9— జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ స్త్రీల జట్టు తృతీయ స్థానం సంపాదించింది. ఉమిళనాడును 15-9; 15-7; 15-6 తేడాలో ఓడించింది.

సుఖ దాంపత్యజీవితం పొందండి

నపుంసకత్వము, శుక్ర నష్టము, శీఘ్ర స్ఖలనము, ప్రత్యేక సుఖ వ్యాధులకు ఉత్తమచికిత్సకు సంప్రదించండి. డా॥ రాయ్ (GOVT REGD)Sex Specialist ఉదయం 8 నుండి 1.00 కు. సాయంత్రం 4 నుండి రా॥ 9-30 వరకు.

రాయ్ మెడికల్ హాల్
గాంధీనగర్, అలంకార్ టాకీస్ ఎదుట
విజయవాడ-3. Phone: 74658

చిట్ టెండరు నోటీసు

నెం. 20/HD-74 Dt 20-1-75

1975-76 సంవత్సరమునకు హక్కులు అనుభవించేందుకు బహిరంగ వేలం ద్వారా అమ్మకమునకు సీలుచేసిన టెండరు ఎగిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ & బి కృష్ణా డివిజన్ మచిలీపట్టణంవారిచే 21-2-75 తేదీ మ॥ గం. 3-30ల వరకు తీసుకోబడి తిరిగి సా॥ గం 4.00 లకు తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లు సప్లయుకొరకు దరఖాస్తులు 17-2-75 తేదీనాటికి లేదా అంతకుపూర్వము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ & బి) కృష్ణా డివిజన్ వారికి పంపాలి.

టెండరు డాక్యుమెంట్లు 18-2-75 నుంచి 20-2-75 వరకు హెడ్‌క్లర్కుచే కార్యాలయము పనిచేయు రోజులలో కార్యాలయము పని గంటలలో యివ్వబడును. ఆ తర్వాత చేరు టెండర్లు తిరస్కరించబడును.

ఏ కారణము చూపకుండానే ఏటెండరునైనా నిరాకరించు అధికారము టెండర్లు ఆమోదించే అధికారులచే రిజర్వు చేయబడి వున్నది.

(సం) ఎం. పి. అప్పారావు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
ఆర్ అండ్ బి, కృష్ణా

హిందుస్తాన్ జింక్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)

కావలెను

మెడికల్ ఆఫీసర్—ఉద్యోగం—

(విశాఖపట్నం జింక్ స్మెల్టర్, ఏ. పి. కి)

జీతం స్కేలు: రు. 700—35—1260 (పారంభ జీతంమీద నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్సుతోపాటు 1-12-74 నాటికి నెలకు మొత్తంమీద గిట్టేవేతనం రు. 1323—)

అర్హతలు, అనుభవం, వయస్సు: ఎం. బి. బి. ఎస్. హౌస్ సర్జన్‌గా కనీసం 3 నుంచి 5సంవత్సరాలఅనుభవంతో (గ్రాడ్యుయేషన్‌కు పిమ్మట) లేదా గవర్నమెంటు/నెమి గవర్నమెంట్/ఇండస్ట్రియల్ సంస్థలకు చెందిన పెద్ద ఆసుపత్రి డిస్పెన్సరీలో మెడికల్ ఆఫీసర్. ఎం. డి /ఎం ఎస్. డిగ్రీ లేదా ఇతరఉన్నతఅర్హతలుకలవారికి ప్రాధాన్యత. ఇటువంటి వారిపక్షయంలో వయస్సు అర్హత వరకు యాజమాన్యం యిష్టంపై స్వల్పంగా సడలింపబడివచ్చు. వయస్సు 35 సంవత్సరాలు మించరాదు. సమర్థుల విషయంలో నేమి. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల అభ్యర్థులు, మాజీ సైనిక సిబ్బందికి చెందిన అభ్యర్థుల విషయంలో నేమి సడలించబడవచ్చు.

హెచ్. ఆర్. ఎ., కన్వేయన్స్ అలవెన్సు ఎల్. టి. టి., ఉచిత వైద్య సహాయం పి. పి. ఎఫ్, గ్రాట్యుయిటీ లీవ్ ఎన్‌కాష్‌మెంట్, బోనసు వగైరా వంటి ఫ్రింజి బెనిఫిట్సు అనుమతింపబడతాయి. సమర్థులైన వారి విషయంలో పై జీతం స్కేలులో హెచ్చు ప్రారంభ జీతం ఇవ్వడం విషయమై యోచింపబడగలదు ఇతర విషయాలు, అలా వుండగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు, మాజీ సైనిక సిబ్బందికి ప్రాధాన్య మివ్వబడును. ఎన్నికైన అభ్యర్థులు దేశంలోని ఏ భాగానికైనా పంపబడవచ్చు. గవర్నమెంట్ నెమి గవర్నమెంట్/ప్రభుత్వ రంగంలోని సంస్థలలో పనిచేస్తున్నవారు డిపార్టుమెంటు ద్వారానే దరఖాస్తు చెయవలెను.

దరఖాస్తులు వీలైతే పైపులో అర్హతలు, అనుభవం(వ్యవధి), (లు) పేరు(లు) యిజమానులు, జీతం స్కేలు, తీసుకొన్న జీతం) వయసు వగైరా వివరాలతో రు 8—లకు (షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు జాతుల అభ్యర్థులైతే రు. 2—) హిందుస్తాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్నం, జింక్ స్మెల్టర్ పి ఒ గాజువాక పేర తీసుకొన్న పోస్టల్ ఆర్డరుతో పాటు చీఫ్ ప్రాజెక్టు మేనేజర్, హిందుస్తాన్ జింక్ స్మెల్టర్, పి. ఓ గాజువాక, విశాఖపట్నం(ఎ.పి.)కి 15-2-1975 లోపుగా చేరాలి. కవరుపైన దరఖాస్తు చేసిన ఉద్యోగం పేరు వ్రాయాలి. ఇంటర్వ్యూకు పిలిపింపబడిన అభ్యర్థులకు అతి తక్కువ దారిని వారి వూరు దగ్గరలో వున్న రైల్వే స్టేషన్‌ను నుంచి ఇంటర్వ్యూ జరిగే చోటుకు రావడానికి తిరిగి వెళ్ళడానికి సెకండ్ క్లాసు రైలు చార్జీలు యివ్వబడును.

చీఫ్ ప్రాజెక్టు మేనేజర్.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10

Editor : Narla Venkateswara Rao

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ కార్యాలయము, కరీంనగర్ (తూర్పు) కరీంనగర్

వేలము ప్రకటన

కరీంనగర్ (తూర్పు) ఫారెస్టు డివిజన్‌లో వేలము కానబడవంటి కర్రకూపులు పాతకు 1975 సం॥ డివిజనల్ అటవీశాఖాధికారి, కరీంనగర్ (తూర్పు) కార్యాలయము ఆవరణలో తేదీ 15 ఫిబ్రవరి, 1975 శనివారం రోజున ఉదయం 11.00 గం॥లకు బహిరంగముగా వేలము వేయబడును. వేలము కానబడవంటి కూపుల లిస్టులు ఈ కింద చూపబడినవి.

1 కర్రకూపు నెం. 13 బి ఎఫ్.ఎస్, అన్నారం సిరిజు మహాదేవపురం రేంజి

2. కర్రకూపు నెం 14 బి.ఎఫ్.ఎస్ అన్నారం సిరిజు మహాదేవపురం రేంజి.

3. కర్రకూపు నెం 12 బి.ఎఫ్ ఎస్, పన్నల్ల సిరిజు చింతకాని రేంజి.

వేలములో పాల్గొనదలచినవారు వేలము నిబంధనలు మరియు తదితర విషయములు డివిజనల్ అటవీ శాఖాధికారి కరీంనగర్ (తూర్పు) కార్యాలయము నుండి లేక అటవీక రేంజి ఆఫీసు, మహాదేవపురం, చింతకాని నుండి పొందవచ్చును.

ఇట్లు
కె.జి. గౌస్, ఐ ఎఫ్.ఎస్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు
కరీంనగర్ (తూర్పు)

164/Advt/75/5-2-75

టెండరు ప్రకటన

విశాఖజిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో సమీకరణకు సుమారు రూ. 38,000/-ల విలువగల పండ మొక్కలను టెండర్లు అంగీకరించిన 15 రోజుల్లో సరఫరా చేసేందుకు తే 14-2-75దీ మధ్యాహ్నము 3-00 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదార్లు లేదా వారిచేత నియమింపబడ్డ ప్రతినిధుల సమక్షంలో, టెండరు తే 15-2-75దీ 11-00 గం॥కు వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరుగారిచే తెరవబడును

"843 – Deposits – civil deposits-E.M.D-Revenue-deposits" హెడ్‌ఆఫ్ అకౌంటుకు గవర్నమెంటు ట్రెజరీలో రూ. 950/- (టెండరు విలువలో నెరవున్నర శాతము) లకు జమచేసిన చలాను ఎర్నెస్టుమనీ డిపాజిట్‌గా, టెండరుతో జతచేసి పంపాలి. బ్యాంకు డ్రాఫులు లేదా చెక్కులు అంగీకరించబడవు.

ఒక రూపాయి ఏభై పైసలు "105-Agriculture (a) Agriculture receipts—Misc" హెడ్ ఆఫ్ అకౌంటుకు చెల్లించి, ఆ చలాను అందచేసి విశాఖపట్నము వ్యవసాయ డిప్యూటీ డైరక్టరు వారి కార్యాలయము నుండి, ఆఫీసు పనిచేయు వేళల్లో తేదీ 13-2-75 గం. 2-00 ల వరకు టెండరు షెడ్యూలును పొందవచ్చును.

ఏ కారణము తెలుపకుండా టెండర్లను నిరాకరించే హక్కు విశాఖ జిల్లా వ్యవసాయ డిప్యూటీ డైరక్టరుకు కలదు.

(సం) యన్. రఘునాథరావు,
వ్యవసాయ డిప్యూటీ డైరక్టర్,
విశాఖపట్నం.

161/Advt/75/5-2-75

SEVENTH NATIONAL BOOK FAIR

CITY CENTRAL LIBRARY
ASHOK NAGAR HYDERABAD
7-16 FEBRUARY 1975 3 to 9.30 p.m. daily

* భారతీయ భాషలలో, ఇంగ్లీషులో వేలాది పుస్తకాలలో కన్నుల పండుగచేసే ప్రదర్శన
* అగ్రశ్రేణి పుస్తక ప్రచురణకర్తలు పాల్గొనే ప్రదర్శన.
* పుస్తక క్రయ విక్రయాలకు అపూర్వ అవకాశం.

నేటి ప్రోగ్రాములోని ముఖ్యాంశాలు: సా॥గం. 6-30 లకు పేరిణి శివతాండవం—నృత్యం ధారత కళాప్రపూర్ణ నటరాజ రామకృష్ణ శిష్యులు కె. సుదర్శన్ చే.
సా॥ గం. 7-30 ఫిలిం ప్రదర్శన

నేషనల్ బుక్ ట్రస్టు, ఇండియా వారిచే నిర్వహింపబడుతున్నది.

కరతాళధ్వనులు అల్పులకు ఆదర్శ శిఖరాలు
కాని, వివేకవంతులకు ప్రోత్సాహకరాలు మాత్రమే.
అవినీతి కాట్టే చెంపదెబ్బకంటే, అదృష్టం పెట్టే
ముద్దు ఎంతో విలువైనది. అంతస్థు పెరిగినప్పుడే
మనిషి నిలకడగా ఉండాలి. అంతేకాదు, నిలబడ్డ
చోటనే నిలదొక్కుకోవాలి.



ఫిబ్రవరి 14 విడుదల!

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
చదువు-సంస్కారం
నిర్మాత కె. రాఘవ
దర్శకత్వం రాజశ్రీ
సంగీతం: సత్యం



లక్షసిద్ధికా లఘుపథకం

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

మొదటి బహుమతి
రు. 1,00,000
ప్రతి సీరీసులో
అనేక వేల బహుమతులు

మూడవ డ్రా
ఫిబ్రవరి 23, 1975
టికెట్ ధరిడు రు. 1/

ఇచ్చేది రూపాయి
వచ్చేది లక్ష

బహుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గ్యారంటీ చేయబడినవి.

డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
5-8-55, నాంపల్లి స్టేషన్‌రోడ్
హైదరాబాద్-500001

ASP/APSL/754

షార్ట్ చిట్ టెండరు నోటీసు

నెం. DB/337M Dated 31-1-1975

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు, దిగువ పేర్కొన్న శరగతి రిజిస్టర్డు కాంట్రాక్టర్ల నుంచి 18-2-1975 తేదీ మ॥ గం॥ 3-00 ల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి (ఐ బి) అనంతపురం వారిచే అనంతపురంలోని వారి కార్యాలయమువందు తీసుకోబడును.

వ. నెం.	పనియొక్క పేరు	కంట్రాక్టరు తరగతి	ఎర్నెస్టుమనీ డిపాజిట్	పని పూర్తి చేయుకాలం	కంట్రాక్టరు తరగతి	సైట్ విజిట్ తేదీ	టెండరు అమ్మే తేదీ	టెండరు తెరిచే తేదీ	ప్రతి టెండరు షెడ్యూలు ఖరీదు (ఎటువంటి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు)
(1)	కర్నూలు జిల్లా ఆదోని తాలూకా సుంకేశ్వరి (V) సమీపమున చిన్నతుమలం వాగుపై అనికట్ నిర్మించుట	III క్లాసు మరియు అపైన	రు 5,000/- (అయిదువేల రూపాయలు మాత్రం)	6 మాసములు	L.S.	12-2-75	13-2-75 నుండి 17-2-75 వరకు		అయిటం నెం. (1) కు (1) టెండరు షెడ్యూళ్ళ ఖరీదు "882 Cash remittances and adjustments between offices rendering acounts the same A. G/A. O. 2 Public works Remittances - III other Remittances to the credit of the Executive Engineer M. I. W. divn. Nandyal వారి హెడ్ ఆఫ్ అకౌంటుకు రు. 40/- (నలభై రూపాయలు మాత్రమే) లకు చలాను. (2) '040 General Salestax' హెడ్ ఆఫ్ అకౌంట్‌కు రు 1-70 (ఒక రూపాయి డెబ్బదిపైసలుమాత్రం) లకు చలాను.
(2)	అనంతపురం జిల్లా గుత్తి తాలూకా పాలం (V) సమీపమున న్యూటాంక్ ఏర్పాటు (మిగిలిన పని)	—డిటో—	రు 4,500/- (నాలుగువేల అయిదువందల రూపాయలు మాత్రమే)	5 మాసములు	L.S.	—డిటో—	(—డిటో—)		అయిటం నెం. 2 కు టెండరు షెడ్యూలు ఖరీదు "882 Cash Remittances and adjustments between offices rendering account the same A. G/A. O. 2 Public works Remittances - III other Remittances to the credit of the Excutive Engineer P. W. D. Anantapur Division, Anantapur. (2) '040 General Salestex హెడ్ ఆఫ్ అకౌంట్‌కు రు 1-70 (రూపాయి డెబ్బదిపైసలు మాత్రము) లకు చలాను.

నోటు : 1) టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకునే ప్రతిదరఖాస్తులోపాటు, పైన పేర్కొన్న క్లాసులో కంట్రాక్టర్లు రిజిస్ట్రేషన్ అయినట్లు దాఖలాపత్రము జతపరచవలయును
2) షెడ్యూళ్ళు యీ ఆఫీసునుంచి స్వయంగాగాని లేదా వారి అనుమతి పొందిన ఏజెంట్లద్వారాగాని పొందవచ్చును.

(సం) పి. వి. కృష్ణారావు
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు. డి
అనంతపురం సర్కిలు, అనంతపురం

352 M dated 1-2-75



BTEL/ph/13